


# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 4, నవంబర్ 2023 16 పేజీలు


సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్

బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ కోసం

సాధించిన తెలంగాణ దొంగల చేతుల్లో పెట్టొద్దు

24గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా..?

3గంటల ఇస్తామన్నా కాంగ్రెస్ కావాలా..?

భారీగా విజయవంతమైన ఆశీర్వాద సభ

సభ ప్రాంగణం సరిపోక రోడ్లపైనే బారులు తీరిన జనం

## 24 గంటల కరెంట్ ఉండాలంటే

# బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి

2 లో..



కోరుట్ల / మెట్‌పల్లి, ప్రభాతవార్త: 24గంటల కరెంట్ ఉండాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో ఘన విజయం సాధించబోతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. పట్టణంలోని కేసీఆర్ కాలనీ సమీపంలో, పెద్దగుండు వద్ద ప్రజా ఆశీర్వాదసభ నిర్వహించారు. ఈ సభకు సుమారు 70వేల మందికి పైగా జనం తరలిరాగా, సభ ప్రాంగణం సరిపోకా రోడ్లపైనే బారులు తీరి కేసీఆర్ ప్రసంగాన్ని విన్నారు. ముందుగా కేసీఆర్ హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 4.35 నిమిషాలకు దిగగా, 4.43 నిమిషాలకు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సభకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ అభ్యర్థి మంచి చెడ్డలు చూడాలని, అభ్యర్థి వెనుక ఉన్న పార్టీ ముఖ్యమన్నారు.

## నామినేషన్ పత్రాలను

# క్షుణ్ణంగా పరిశీలించాలి

### జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి



2లో...

కరీంనగర్ ప్రభాతవార్త: 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్‌లను దాఖలు చేసినప్పుడు ఆర్వోలు ప్రతి డాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సత్పతి తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ పర్వం శుక్రవారం నుండి ప్రారంభం కావడంతో మొదటి రోజు కరీంనగర్, హుజురాబాద్, మానకొండూర్ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో జరిగే నామినేషన్‌ల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బిలను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజకవర్గానికి సంబంధించిన ఓటరు జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకోవడానికి వీలుగా పోలింగ్ కేంద్రం వారిగా జాబితాను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

## సింగరేణి బొగ్గు బావుల చుట్టూ తిరుగుతున్న

# రాజకీయం

- రామగుండంలో కార్మికుల ఓట్లే కీలకం
- డిసెంబర్‌లో జరిగే సింగరేణి ఎన్నికలపై కూడా దృష్టి సారించిన నేతలు
- కోల్‌బెల్ట్ ఏరియాలో కీలకం కానున్న అసెంబ్లీ ఎన్నికలు

2 లో..



గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం నియోజక వర్గ రాజకీయమంతా సింగరేణి బొగ్గు బాయిల చుట్టూ తిరిగినట్లు కనిపిస్తుంది. నవంబర్ 30వ తేదీన రాష్ట్ర అసెంబ్లీట ఎన్నికలు జరిగాక డిసెంబర్ నెలలో సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు ఉంటాయి. ఈ నేపథ్యంలో ముందు నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల పలితాలు సింగరేణి ఎన్నికలకు అత్యంత కీలకం కానున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తున్న వివిధ రాజకీయ పార్టీల నాయకులందరూ ప్రతి రోజూ ఉదయం 6.30గంటలకు ఏదో ఒక బొగ్గు బాయి మీద దర్శనమిస్తున్నారు.

## ఓటర్ల తీర్పు కోసం రాష్ట్రమంతా

# ఎదురుచూస్తోంది

### యువకులారా ఎన్నికల్లో చురుకుగా పాల్గొనండి

### బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



2లో...

కరీంనగర్ ప్రభాతవార్త: కరీంనగర్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు, ఓటర్ల తీర్పు కోసం యావత్ తెలంగాణ ఎదురుచూస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. అంగ బలం, అర్థ బలం లేకున్నా, రాజకీయ వారసత్వం లేకపోయినా మీరిచ్చిన ధైర్యంతోనే ఎంపీగా గెలుపొంది సీఎం కేసీఆర్‌ను ఢీ కొట్టనవి తెలిపారు. శుక్రవారం రేకుర్తిలోని సాయి మహాలక్ష్మీ ఫంక్షన్ హాలులో జరిగిన బీజేపీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ వైస్ట్ జోన్ నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బండి సంజయ్ పాల్గొని మాట్లాడారు.

# 24 గంటల కరెంట్ ఉండాలంటే బీఆర్ఎస్ అధికారంలోకి రావాలి

మొదటి పేజి తురువాయి..

ఎమె ్మల్యే గెలిస్తే రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రభుత్వం ఏర్పడితే దేశ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం పరిణతి చెందాలని, పరణతి చెందిన దేశాలు అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. ప్రతిపక్ష పార్టీల చరిత్ర ఏమిటని, ప్రజలు, రైతులు, పేదల గురించి ఏం పనులు అమలు చేశారో పరిశీలించాలన్నారు. మంచి, చెడు ఆలోచించకుంటా గుడ్డిగా ఓటు వేస్తే చాలా ప్రమాదాలు వస్తుంటాయన్నారు. ఉద్యమ సమయంలో కోరుట్ల, మెట్పల్లి ప్రాంతానికి వచ్చానని, బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్లలో ఏం జరిగిందని, అంతుకుముందు ఉన్న 50ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో కళ్ల ముందు ఉందన్నారు. తెలంగాణ వచ్చినప్పుడు కరెంట్, సాగునీరు, అప్పుల బాధలు, మంచినీరు, వలసలు పోవడం జరిగిందన్నారు. నేతన్నలు సిరిసిల్లా, బోదాన్ పోచంపల్లి, దుబ్బాకలో 6నుండి 7గురు చనిపోయేవారని, శవాలను పట్టుకొని ఏడ్వడం జరిగిందన్నారు. బోదాన్ పోచంపల్లిలో 6గురు నేతన్నలు చనిపోతే వారి శవాలను పట్టుకొని అప్పటి ప్రభుత్వాన్ని రూ. 50వేల నుండి లక్ష నష్టపరిహారం ఇవ్వాలని వేడుకున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన మూడు నుండి నాలుగు మాసాలు ఆలోచించి ముందుకు సాగుతున్నామన్నారు. పేదల సంక్షేమం కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నామని, గత ప్రభుత్వాలు తమాషాకు పెన్షన్లు ఇచ్చేదని, పెన్షన్లను మొదటి సారిగా వేల రూపాయాలకు తీసుకుపోయింది కేసీఆరేనన్నారు. గతంలో కేంద్రంలో కార్మిక శాఖ మంత్రిగా పనిచేసినపుడు బీడీ కార్మికులు తన శాఖ కిందికి వచ్చేదని, 19రాష్ట్రంలో బీడీలు చేసేవారు ఉండేవారని ఏ ఒక్క రాష్ట్రంలో బీడీ పెన్షన్లు ఇవ్వలేదని, తానంతట తానే బీడీ కార్మికులకు ఇచ్చానని, దేశంలో బీడీ కార్మికులకు పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన పనులు చేయడంతో పాటూ ఎన్నికల సమయంలో చెప్పని కళ్యాణలక్ష్మీ, షాదీముబాకర్, రైతుబంధులతో పాటూ ఎన్నో వందల కార్యక్రమాలు చేశామన్నారు. బీడీ కార్మికుల పెన్షన్లను రూ. 2వేల నుండి 5వేలకు పెంచుతామని, ప్రభుత్వం అధికారంలోకి రాగానే మార్చిలో రూ. 2వేల నుండి 3వేలు సంవత్సరానికి చొప్పున 5వందల పెంచుతూ రూ. 5వేలకు పెంచుతామన్నారు. ఎమె ్మల్యే అభ్యర్థి సంజయ్, ఆర్మూర్లో జీవన్రెడ్డి, నిర్మల్లో ఇంద్రకరణ్రెడ్డి, సిరిసిల్లా కేటీరామారావు అడిగిన మేరకు కొత్తగా నమోదైన బీడీ కార్మికులకు పెన్షన్లు అందజేస్తామన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు ఉచితంతో పాటూ కొన్నిటిపై 50శాతం సబ్సిడి అందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని, రాబోయే బడ్జెట్ పెంచి వారి సేవలందిస్తామన్నారు. నేను మెట్పల్లి మండలంలోని బండలింగాపూర్ గ్రామంలో బస చేశానని, ఎమె ్మల్యే విద్యాసాగర్రావు కోరిక మేరకు బండలింగాపూర్ను మండల కేంద్రంగా ప్రకటించామన్నారు. గతంలో రైతులు వ్యవసాయం చేసేందుకు నానా గోసలు పడేవారని, రైతులతో పాటూ రాష్ట్రంలోని అన్ని రంగాలు, పరిశ్రమలు, ఐటి, కమర్షియల్ 24గంటల నాణ్యమైన కరెంట్ అందిస్తున్న ప్రభుత ్వం బీఆర్ఎస్ అన్నారు. వ్యవసాయాన్ని ఎట్టి పరిస్థితుల్లో స్థిరికరణ చేయాలని, పల్లెలు బాగుండాలని, డబ్బు సంపాదించాలని, రైతు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయన్నారు. గతంలో రైతుల వద్ద నీటి పన్ను వసూలు చేసేవారని, కాల్వ నిల్వ కోసం పన్నులు వసూలు చేసేవారని, అంతకుముందు ఉన్న బకాయిలు రద్దు చేసి, నీటి పన్నును పూర్తిగా తొలగించామన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నామని, ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. తాము అందిస్తున్న పథకాలతో రైతులకు అప్పులు తీరిపోయాయని, రైతులకు రెండు సార్లు రుణమాఫీ చేశామని, మిలిగిన వారికి సైతం రుణమాఫీ చేస్తామన్నారు. ధరణిని తీసుకువచ్చామని, ధరణితోనే నేరుగా రైతుబీమా, రైతుబంధు డబ్బులు బ్యాంక్ల్లో టిక్టిక్ అని పడుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరణిని బంగాళఖాతంలో పడేస్తారని రాహుల్గాంధీ మాట్లాడుతున్నారని, మళ్లీ దళారుల, డబ్బులు వసూలు చేసే కార్యక్రమం, పైరవీలు ముందుకు తీసుకువస్తుందని, ఇట్టి అంశాన్ని గ్రామ గ్రామానికి తీసుకుపోయి చర్చ జరుపాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే రైతు బందు రూ.12వేలు అవుతుందని, తర్వాత రూ. 16వేలకు పెంచుతామన్నారు. 93వేల రేషన్ కార్డులు కలిగిన వారిందరికీ సన్న బియ్యం అందజేస్తామన్నారు. ముస్లీం సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి



చేస్తుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కుల, మత బేదాలు లేకుండా వారి సంక్షేమానికి కృషి చేశామన్నారు. ఈ ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పక్షాన ముస్లీంలు నిలువాలన్నారు. మైనార్టీల కోసం ప్రత్యేక కళాశాలలు, పాఠశాలలు ఏర్పాటు చేసిన నాణ్యమైన విద్యనందించామన్నారు. కోరుట్ల బీఆర్ఎస్ అభ ్యర్థి సంజయ్ వృత్తి పరంగా డాక్టరని, నేను ఆమరణ దీక్ష చేపట్టినపుడు పక్కనే ఉండి నా ప్రాణాలు కాపాడిన వ్యక్తియన్నారు. యువకుడు, వైద్యుడు ఆయన తలుచుకుంటే కోట్లాది రూపాయాలు సంపాధించుకోవచ్చని, ప్రజలకు సేవ చేసుందుకు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. 2014లో తెలంగాణ 18స్థానంలో ఉంటే ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయం 3లక్షల 18వేలతో తలసరి ఆదాయంతో ఇండియాలో నెంబర్ వన్ ఉందని తెలిపారు. ఇన్ని పథకాలతో ముందుకు పోతున్న తెలంగాణ ప్రభుత్వాన్ని గెలుపించాలని, స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి, యువకుడు, డాక్టర్ సంజయ్కుమార్ను భారీ మెజార్జీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు, రాజ్యసభ సభ్యులు దామోదర్రావు, శాసనసభ మాజీ స్పీకర్, ఎమె ్మల్సీ మధుసూదనచారి, జడ్పీ చైర్మెన్ దావ వసంత, ఎమె ్మల్సీ రమణలతో పాటూ మున్సిపల్ చైర్మెన్ అన ్న ం లావణ ్య, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, రైతు సమన్వయ సమతి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యారాజేష్లతో పాటూ మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నంప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**పెద్ద మనుషుతో సంజయ్ను దీవించాలి : ఎమ్మెల్యే విద్యాసాగర్రావు**

25సంవత్సరాల ప్రజా జీవితంలో 4సార్లు ఎమె ్మల్యేగా గెలిచానని, ఈ ఎన్నికల్లో తన కొడుకు డాక్టర్ సంజయ్ బరిలో ఉంటున్నాడని, పెద్ద మనుషుతో దీవించాలని కోరుట్ల ఎమె ్మల్యే కల ్వకుంట్ల విద్యాసాగర్రావు అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ఆశీర్వాద సభలో మాట్లాడుతూ సంజయ్కుమార్ తండ్రికి తగ్గ తనయుడని, కోరుట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్నారు. ఎన్నో పార్టీల నాయకులు దొంగ హామీలతో ఎన్నికల ముందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండి బీఆర్ఎస్ పక్షాన నిలువాలన్నారు.

**చావు నోట్లో తలపెట్టిన గొప్ప మహనీయుడు కేసీఆర్ : బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్కుమార్**

2006నిరాహార దీక్ష నుండి 2009 ఆమరణ దీక్ష వరకు కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం చావు నోట్లో తలపెట్టిన స్వరాష్ట్రాన్ని సాధించిన గొప్ప మహనీయుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్కుమార్ అన్నారు. ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతూ కేసీఆర్ చేసిన ఉద్యమ స్ఫూర్తితోనే తనకి 2009లోనే రాజకీయాల్లో రావాలని ఉండేదని, ఈ సారి ఎన్నికల్లో తాను ఎమె ్మల్యేగా అభ్యర్థిగా పోటీ చేస్తున్నానన్నారు. గత పాలనలో వరద కాల్వలో పిచ్చి మొక్కలు ఉండేవని, కేసీఆర్ పాలనలో నదులను తలపిస్తున్నాయన్నారు. గతంలో బీడీ కార్మికులను పట్టించుకునే నాధుడే లేడని, కేసీఆర్ అధికారంలోకి రాగానే రూ. 2వేల పెన్షన్ ఇచ్చిన ఘనత కేసీఆర్కు దక్కుతుందన్నారు. కొత్త బీడీ కార్మికులకు పెన్షన్లు, కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లో పోస్టుగ్రాడ్యువేషన్, హార్టికల్చర్ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీయం కేసీఆర్ను  కోరారు. ఈ గడ్డ మీది పుట్టిన బిడ్డ నేనని, పరాయిగడ్డపై పుట్టిన బిడ్డలు మనకెందుకన్నారు. నిజామాబాద్ ఎంపీ 5ఏళ్లలో చేసిన అభివృద్ధి గుండుసున్నయని విమర్శించారు. ఈ ఎన్నికల్లో తనను భారీ మెజార్జీతో గెలుపించాలని, కోరుట్ల నియోకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తామన్నారు.

## సింగరేణి బొగ్గు బాయిల చుట్టూ తిరుగుతున్న రాజకీయం

మొదటి పేజి తురువాయి..

రామగుండం నియోజక వర్గంలో సింగరేణి కాలరీస్ సంస్థకు చెందిన కార్మికులే దాదాపు 80శాతం ఓట్లు సింగరేణి కార్మికులు, కార్మిక కుటుంబీకులు ఉంటారు. కార్మికుల ఓట్లు పొందడం కోసం రాజకీయ పార ఈటల నాయకులు బొగ్గు గనుల చుట్టూ తిరుగుతున్నారు. ఇందులో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ ప్రధానంగా తిరుగుతున్నాయి. కార్మికుల సంక్షేమమే ప్రధాన అంశంగా ఈ కార్మిక సంఘాలు మాట్లాడుతున్నారు. అలాగే ప్రస్తుతం బిఆర్ఎస్కు అనుబంధంగా ఉన్న టిబిజికెఎస్ లాంటి కార్మిక సంఘం నుంచి ఇప్పటికే సుమారు 500 మంది కార్మికులు, కార్మిక నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ఇందులో కొంత మంది కార్మిక సంఘాల నాయకులు టిబిజికెఎస్లో ప్రధాన పాత్ర పోసిస్తున్న నాయకులు కూడా ఉండటం గమనార్హం. రానున్న మరో నెల రోజుల తరువాత అసెంబ్లీ ఎన్నికల తరువాత డిసెంబర్ 27వ తేదీన సింగరేణి కార్మిక సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం కూడా డిసెంబర్ 27వ తేదీన ఎన్నికలు నిర్వహించడానికి అన్ని రకాల సిద్ధంగా ఉన్న దరిమిలా ఈ అసెంబ్లీ ఎన్నికలను ప్రముఖ కార్మిక సంఘాలు కూడా ప్రతిష్టాత్మకమైన ఎన్నికలుగా పరిగణలోకి తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే ఈ శాసన సభ ఎన్నికలను కార్మిక సంఘాలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలపై రేపు డిసెంబర్ నెలలో జరుగబోయే కార్మిక సంఘాల ఎన్నికల ఫలితాలు కూడా ఆధారపడి ఉన్నాయని కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు. అందుకోసం కార్మిక సంఘాల నాయకులు ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సింగరేణి కాలరీస్ సంస్థలోని 11 డివిజన్లలో మూడు ప్రాంతాలలో గోదావరిఖని కేంద్రం చాలా కీలకమైన కేంద్రంగా ఉంటుంది. ప్రస్తుతం సింగరేణిలో జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ (తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం) గుర్తింపు పొందిన యూనియన్గా కొనసాగుతుంది. సింగరేణి ఎన్నికలలో పదకొండు డివిజన్లలో పది డివిజన్లలో టిబిజికెఎస్ ప్రాతినిధ్యం వహిస్తున్న కార్మిక సంఘంగా, ఆల్ ఓవర్ గుర్తింపు పొందిన సంఘంగా మొత్తం మెజారిటీతో వరుస విజయాలతో ఉంది. అందుకే సింగరేణి కార్మిక సంఘాలు అత్యంత ప్రతిష్టాత్మక ఎన్నికలుగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పరిగణిస్తుంది. రేపు డిసెంబర్ నెలలో జరిగే ఎన్నికల ఫలితాలను నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికలను అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.



## ఓటర్ల తీర్పు కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోంది

మొదటి పేజి తురువాయి..

ఫాం హౌజ్కే పరిమితం అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ను ధర్నా చౌక్కు గుంజుకొచ్చిన అని అన్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా మళ్లీ మీ ముందుకొచ్చిన నన్ను, మళ్లీ ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. భూ కబ్జాలు, అక్రమ దందాలు చేస్తూ అవినీతికి పాల్పడేటోళ్లకు ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు. రబ్బర్ చెప్పులు, జీన్స్ ప్యాంట్ యువకులు, ఓటు అనే ఆయుధంతో దమ్ము చూపే సమయం వచ్చిందన్నారు. కరీంనగర్ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టేవాళ్లను తరిమేయండి అంటూ పిలుపునిచ్చారు. నేను అసెంబ్లీకి పోటీ చేస్తున్నట్లు తెలవగానే బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతాడని కేసీఆర్కు అర్థమైందన్నారు. కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చాలని ఉద్దేశంఓతనే 5 రోజులపాటు భి ఫాం కూడా ఇవ్వకుండా ఆపారని, వందల కోట్లు ఖర్చు చేస్తానని చెప్పడంతో విధిలేక ఆయనకే టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. కరీంనగర్ అసెంబ్లీ పరిధిలో బీఆర్ఎస్ది మూడో స్థానమేనని, ఆ పార్టీ నేతలే చెబుతున్నరనీ తెలిపారు. నేను రాష్ట్రమంతా తిరిగి కొట్లాడుతుంటే కరీంనగర్లో బీఆర్ఎస్ అభ్యర్థితో రాజీ పడ్డానని, నాపై కొందరు దుష్ప్రచారం చేశారనీ అన్నారు. రాజీపడటం నాకు చేతకాదు, కేసీఆర్ పైనే రాజీలేని పోరాటం చేస్తున్న, కరీంనగర్లో రాజీపడతానా అని వాక్యనించారు. నేను పోటీ చేస్తున్నట్లు తెలియగానే బీఆర్ఎస్ అభ్యర్థి ఓట్ల కోసం దారుస్సలాం పోయి ఓవైసీ దగ్గర కరీంనగర్ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిండనీ విమర్శించారు. గతంలో టీడీపీ నుండి గెలిచి బీఆర్ఎస్లోకి పోయిండని, ఆ తరువాత బీఆర్ఎస్ నుండి గెలిచి బీఆర్ఎస్లోకి పోయిండని, ఆ తరువాత బీఆర్ఎస్ నుండి గెలవగానే పచ్చ జెండాతో ర్యాలీ తీసిండని, ఇప్పుడేమో ఓట్ల కోసం దారుస్సలాం పోయి ఓవైసీకి సలాం చేస్తుండనీ ఆరోపించారు. నేను ఓడినా, గెలిచినా కాషాయ జెండాను వదల్లేదన్నారు. మీరిచ్చిన ధైర్యం, అండతో కాషాయ జెండాను ముద్దాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం, పేదల కోసం పోరాడుతున్నన్నారు. కరీంనగర్ ఆత్మగౌరవ పతాకాన్ని దేశమంతా ఎగరేసిన, ప్రజలు ఎక్కడికి వెళ్లిన కరీంనగర్ వాసులమని కాలరెగరేసి చెప్పుకునేలా చేశానన్నారు. తెలంగాణలో ఎంఐఎంను లేకుండా లక్ష్యంగా పనిచేస్తున్నమని తెలిపారు. కరీంనగర్ ఆత్మగౌరవాన్ని ఓవైసీకి తాకట్టుపెటిన నేతలకు బుద్ధి చెప్పాలని కోరారు. కరీంనగర్ అసెంబ్లీ ఎన్నికల తీర్పు కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోందన్నారు. అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు, ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

మొదటి పేజి తురువాయి..

నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని, ఒకవేళ ఏదైనా కాలంలో చెప్పాల్సింది ఏమి లేనప్పుడు లేదు, వర్తించదు అని ఖచ్చితంగా రాసేలా చూడాలని సూచించారు. సెక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెగ్జర్-19, ఫార్మాట్-26 అఫిడవిట్, బ్యాంక్ ఖాతా, కుల ధ్రువీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపి, అభ్యర్థి పోటీ చేసే పార్టీ గుర్తులను తెలియజేశార లేదా, మొదలైనవి క్షుణ్ణంగా పరిశీలించాలని, నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటీనికి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని అన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ క్యాండిడేట్ హ్యాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పలు విభాగాలను పరిశీలించారు. నామినేషన్ నాటి నుండి అభ్యర్థులు ఖర్చులను రికార్డులలో నమోదు చేయాలని, ఈ రికార్డుల నిర్వహణ ఎన్నికలు ముగిసేవరకు కొనసాగించాలని ఆదేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి అభిషేక్ మొహంతి మానకొండూర్, కరీంనగర్, హుజురాబాద్, రిటర్నింగ్ అధికారులు లక్ష్మీ కిరణ్, కె.మహేశ్వర్, ఎస్.రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కెటిఆర్ బంధు మిత్రుల చేతిలో సిరిసిల్ల నియోజకవర్గం

- ప్రతి కార్యకర్త వెయ్యి మందితో సమానం
- బీజేపీ పైననే నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు
- సిరిసిల్ల బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ

గంభీరావుపేట, ప్రభాతవార్త:




కుటుంబ వారసత్వాన్ని ఆసరగా చేసుకోని కేవలం కెటిఆర్ బందు మిత్రుల చేతిలో నేడు సిరిసిల్ల నియోజకవర్గం నడుస్తుందని వారి పాలనను గద్దెదించి బీజేపీ ప్రజాపాలన లక్ష్యంగా ప్రతి బీజేపీ కార్యకర్త కంకణబద్దులై గెలుపుకు కృషి చేయాలని సిరిసిల్ల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని ఆమే ప్రారంభించారు. అనంతరం మండల బీజేపి అధ్యక్షులు గంట అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ బీజేపీ కార్యకర్త వెయ్యి మందితో సమానమ న్నారు. బీజేపీ పైననే నియోజకవర్గ ప్రజలు అశీస్సులు న్నా యని, ఎక్కడికి వెళ్లిన మంచి స్పందన లభిస్తుందన్నారు. ప్రజా ధనం, అధికారం గుప్పెట్లో పెట్టుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను పీడుస్తున్నారని కెటిఆర్‌పై ఉన్న వ్యతిరేకత ప్రజల్లోకి తీసుకేళ్లాలని సూచించారు. కొట్లాడి తెచ్చుకున్న ప్రజాస్వామ్య తెలంగాణలో ప్రజలకు ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని ఆరోపించారు. కెటిఆర్ సిరిసిల్లలో అడుగుపెడితే చాలు అర్ధరాత్రి అరెస్టు చేసి పొలిమెర్లు దాటే వరకు బీజేపీ కార్యకర్తలను పోలీస్‌స్టేషన్‌లో ఉంచిన కార్యకర్తలు ఓర్చుకుం టున్నారని ప్రతిది ప్రజలు గ్రహిస్తున్నారని అందుకు ప్రజలు ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారన్నారు. ప్రజల కోసం పోరాడి, దేనికి లొంగని పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. బీజేపీలో ఉన్న కార్యకర్తలకు జిల్లా నాయకులు మరియు కెటిఆర్ స్వయంగా ఫొన్లు చేసి మా పార్టీలోకి రావాలంటూ పైసలు ఆఫర్ చేస్తున్నారంటే వాళ్లకు బీజేపీపై ఉన్న భయం అదే మా బలమన్నారు. రాజకర్ల నాటి అరాచకాలు నేడు సిరిసిల్ల నియోజకవర్గంలో చూస్తున్నామని, సిరిసిల్ల నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించి మొట్టమొదటి సారి ఇక్కడికి వచ్చిన రోజు నాయొక్క సోషల్ మీడియా, ఫేస్‌బుక్ ఫేజ్ అకౌంట్ హ్యాగ్‌చేసి టీఆర్ఎస్ ఆధినంలోకి తీసుకుని నేను మాట్లాడింది మాట్లాడినట్లు భయటి ప్రపంచానికి పోవద్దని అంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నా యొక్క ఫేస్‌బుక్ హ్యాగ్ చేసినతం మాత్రాన కార్యకర్తలు, ప్రజల హృదయాల్లో వేల ఫేస్‌బుక్‌లు ట్విటర్‌లు పుట్టుకువస్తాయి ఖబడ్దార్ కెటిఆర్ అని హెచ్చరించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు నమోదు చేయడంతో పాటు బీజేపీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందకుండా బీఆర్ఎస్ పార్టీ సాగిస్తున్న రాక్షకపాలనను ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ పరిపాలన తెలంగాణ రాష్ట్రంలో వచ్చి కుటుంబ పాలన అంతమొందించడానికి ప్రతి ఒక్కరు డబుల్ ఇంజన్ సర్కార్ రావాలని కోరుకుంటున్నారని ప్రతి ఒక్కరు కమలం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండలంలోని ప్రతి గడపగడపకు పాదయాత్ర చేసి ప్రజలను ఓటేసి గెలిపించాలని అభ్యర్థించనున్నట్లు తెలిపారు. సిరిసిల్ల పట్టణంలో శనివారం తలపెట్టిన పాదయాత్రలో మండలం నుండి పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, జిల్లా ప్రధాక కార్యదర్శి రెడ్డబోయిన గోపి, జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ, గడ్డమీది ప్రసాద్‌రెడ్డి, రమేష్, విఘ్నేష్, సీనియర్ నాయకులు పత్తి స్వామిరాజ్, దేవయ్య, సర్వోత్తం, రాజిరెడ్డి, లక్ష్మణ్, రాజుగౌడ్‌లతో పాటు వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెటిఆర్‌తోనే మారిన సిరిసిల్ల రూపురేఖలు

- కెటిఆర్‌కు మద్దతుగా శ్రీగాధ ముదిరాజులు ఏకగ్రీవ తీర్మానం
- ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మంత్రి కెటిఆర్‌తోనే సిరిసిల్ల రూపురేఖలు మారినట్లు , కెటిఆర్ రాకున్న భారి మెజార్టీతో గెలిపిస్తామని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పర్శ హన్మాండ్లు అన్నారు. కెటిఆర్ ప్రచారానికి రాకున్న భారి మెజార్టీతో గెలిపిస్తామన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామంలో జరిగిన ముదిరాజ్ ఆత్మీయ సమ్మెళనానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరిసిల్ల నియోజకవర్గంలో కెటిఆర్‌తో లబ్ది పొందని ఏ ఒక్క కుటుంబం కాని, వ్యక్తి కాని లేదన్నారు. నియోజకవర్గాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపిన చరిత్ర మంత్రి కెటిఆర్‌కే దక్కుతుందన్నారు. కెటిఆర్‌కు ఓట్లు వేసి భారి మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపనిచ్చారు. ఈ



సంర్భంగా శ్రీగాధ గ్రామంలోని ముదిరాజ్‌లంతా కెటిఆర్‌కు మద్దతుగా ఏకగ్రీవంగా తీర్మాణించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీపైనే ముదిరాజులకు విశ్వాసం ఉందన్నారు. ఎన్నికల అనంతరం కాబోయే ముఖ్యమంత్రి కెటిఆర్‌యే అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఏనలేని గౌరవం, గుర్తింపు వస్తుంది అంటే దానికి కారణము కెటిఆర్‌యేనన్నారు. సిరిసిల్ల నియోజకవర్గం కాని పిట్ల భూమేష్ అనే వ్యక్తి నేను ముదిరాజునని మాయమాటలు చెప్పి ముదిరాజుల ఓట్లు నాకే వేయాలని ముదిరాజుల మధ్యలో చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సిరిసిల్లలో ఎమ్మెల్యేగా పోటీ చేసే శక్తి, దమ్ము నాయకత్వ లక్షణాలు నాకు లేవాని ప్రశ్నించారు. కెటిఆర్ చేసిన అభివృద్ధి పనులకు మరియు ప్రత్యేక పరిస్థితులలో తనకు అండగా ఉండాలని చెప్పి కెటిఆర్‌కు మద్దతిస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ముదిరాజు సంఘ గ్రామశాఖ అధ్యక్షుడు పర్శ రవి, కార్యదర్శి చంద్రయ్య, నారాయణ, పోచయ్య, నర్సింలు, రేణుక, నర్సవ్వ. ఎల్లవ్వ, రాజవ్వ, లావణ్య, సుజాత, భాగ్య, రాధ, లతలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా ఉమ్మడి మానాలలో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

రుదర్రంగి ప్రభతవార్త :



రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక కృషితోనే మానాల గ్రామంతో పాటు గిరిజన తండాల అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావత్ తిరుపతి అన్నారు. శుక్రవారం రుద్రంగి మండలం బడితండా గ్రామంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రచార రథంను ప్రారంభించి ఈనాయకత్వంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ అభివృద్ధిలో వెనుకబడిన మానాలతో పాటు గిరిజన తండాల అభివృద్ధికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రత్యేక చొరువ తీసుకొని రోడ్లు, ఆసుపత్రి, పాఠశాలలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమైవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ ఆహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ హయంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ వైస్ చైర్మన్ అంబర్‌సింగ్, సర్పంచ్‌లు మంగిలాల్, రమణయ్య, మోహన్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రాందాస్, నాయకులు నరేష్‌నాయక్, భూమానాయక్, నరహరి, తిరుపతి, శర్మన్, రాజు, భూపతి, దూపా, వసంత్, తులసిరాం, దశరథ్, మంగిలాల్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో మెకానిక్ మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన బూర వెంకట రమణ (42) అనే మెకానిక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..... కమలాపూర్ మండల కేంద్రంలో దేశరాజుపల్లి గ్రామ క్రాస్ రోడ్ వద్ద అతి వేగంతో వచ్చిన లారీ బైక్‌ను ఢీ కొట్టిన ఘటనలో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందాడు.

# 200 కెజీల బెల్లం పట్టివేత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి,పి.శ్రీధర్, ఆదేశానుసారం,జగిత్యాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రాయికల్ మండలం,రాజనగర్,తండా వద్ద జగిత్యాల ఎక్సైజ్ సిఐయస్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించగా జగిత్యాల నుండి రాజనగర్ తండా మీదుగా కట్కాపుర్ వెళ్తున్న పెండ్యాల రాజేంధర్ అనే వ్యక్తి తన ఆటోలో నాటుసారా తయారి కోసం 10 కాటన్‌లలో 200 కెజిల బెల్లంతో వస్తుండగా పట్టుకున్నారు.ఇందులో ఆటోరిక్షాతో పాటు బెల్లాన్ని అధికారులు సీజ్ చేశారు.ఈ తనిఖీలలో జగిత్యాల ఎక్సైజ్ యస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# గోరంటాలలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ మంత్రి కెటిఆర్‌ను భారి మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు కొమిరిశెట్టి విజయ ఆధ్వర్యంలో నాయకులు బీఆర్ఎస్ మెనిఫెస్టోతో ఇంటింటా తిరిగి ఓట్లను అభ్యర్థించారు. మాయమాటలు చెప్పి ఓట్లు అడుగదానికి వచ్చే పార్టీలను నమ్మకుండా అభివృద్ధి చేసే నాయకులయిన కెటిఆర్‌కు ఓటేసి భారి మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఎర్రం అంజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, బాల్‌రెడ్డిలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నాటుసారా ముడిపదార్థాలు పట్టివేత

-ఇరువురిపై కేసులు నమోదు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం పెద్దమ్మ స్టేజి అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్టు వద్ద తనిఖీలో భాగంగా శుక్రవారం ఆటోలో తరలిస్తున్న నాటుసారా ముడి పదార్థాలను పట్టుకున్నట్లు ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఎక్సైజ్ తనిఖీ చేయగా ఆటోలో నాటు సారాయి తయ్యారికి సంబంధించిన ముడి పదార్థాలు పటిక బెల్లంలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. రవాణా దారులైన ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన మస్కరి రామకృష్ణ, రజితలపై కేసు నమోదు చేసి అటోను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇతను ఇంతకు ముందు కూడా ఆటోపై బెల్లం రవాణా చేసినట్లు తెలిపారు. తనిఖీలలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# మీ దయ.. మీ దండం.. ఒక్క అవకాశం ఇవ్వండి

**-మీరే నా బలం..మీరే నా బలగం**
**-ఇల్లందకుంట రాముల వారి గుడిని మరోక యాదగిరిగుట్టలాగా తీర్చిదిద్దుతా**
**-నా భార్య మిమ్మల్ని కొంగు చాచి అడగమంది ఒక్క అవకాశం ఇవ్వమని**
**-పేదోళ్ల మొకాల్లలో నవ్వులను చూడటానికే నేను రాజకీయాల్లోకి వచ్చినా**
**-నన్ను గెలిపిస్తే వెయ్యి కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా**
**-బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి**

ఇల్లందకుంట, ప్రభాతవార్త:



మీ దయ.. మీ దండం.. ఒక్క అవకాశం ఇవ్వండి హుజురాబాద్ నియోజక వర్గాన్ని వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసి చూపిస్తా అలాగే ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని మరోక యాదగిరిగుట్టలాగా తీర్చిదిద్దుతాని ప్రమాణం చేసి చెప్తున్నానని హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇల్లందకుంట మండలంలోని శ్రీరాముల పల్లె, కనగర్తి, లక్ష్మాజిపల్లె, మల్యాల, మర్రివల్లెగూడెం, ఇల్లందకుంట గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాక ముందు రైతులు రాత్రి టార్చిలైట్లు పట్టుకొని బావుల కాడికి వెళ్లి కరెంటు కోరకు పడిగాపులు కావాల్సి వచ్చేదని, అప్పుడు రైతు సోదరులకు దోమలు, పాములు, తేళ్లు, గుడ్డేలుగుల భయం ఉండేదని, కాని తెలంగాణ వచ్చాక కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాక రైతులకు 24 గంటల ఫ్రీ కరెంటు ఇవ్వడం వల్లే కదా రైతులు ఈ రోజు బావుల దగ్గర మోటర్లకు ఆటో స్టార్టర్లు పెట్టుకొని తమ పంటలకు నీళ్లను పారించుకొని ఇంటి వద్దనే హాయిగా తమ భార్యా పిల్లలతో ఉంటున్నారని ఈ ఘనత కేసిఆర్‌దే అని గుర్తు చేశారు. తెలంగాణ రాకు ముందు మేము ఏ గ్రామానికి వెళ్లినా ఆడ బిడ్డలు బిందలు అడ్డం పెట్టుకొని కూర్చోని మాకు త్రాగే నీళ్ల కావాలని, పంట పొలాలు ఎండి పోతున్నాయి నీళ్ల ఇస్తేనే మీరు మా ఊరికి రావాలనే రోజులుండేవి..అలాంటి రోజుల నుండి కేసిఆర్ మిషన్‌భగీరథ ద్వారా త్రాగటానికి నీళ్లను, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా పంట పొలాలకు సరిపడా నీళ్లను అందిస్తున్న విషయాన్ని మీరు మరచిపోకూడదని గుర్తు చేశారు. అలాగే మీరు పండించిన ప్రతీ పంట గింజను కేసిఆర్ కొంటున్నది మీరందరూ మరచిపోవ ద్దన్నారు. మన ఇంట్లో ఆడబిడ్డకు పెండ్లి చేస్తే సొంత మేన మామ మనకు సాయం చేస్తుండో లేదో తెలియదు కాని కేసిఆర్ మాత్రం కళ్యాణలక్ష్మీ పథకం పేరున రూ.1,00,116 అందిస్తున్న విషయాన్ని మీరందరూ మరచిపోవద్దన్నారు. అలాగే మన బిడ్డలు కాన్పు కోరకు వస్తే ప్రైవేటు ఆసుపత్రులలో లక్ష లాది రూపాయలు తీసుకుంటుండే వారని, కాని ఇప్పుడు మన జమ్మికుంట, హుజురాబాద్‌లలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చి దిద్ది ఆ ఆసుపత్రులలో మన బిడ్డలకు ఫ్రీ డెలివరి చేసి కేసిఆర్ కిట్టును అందించి ఆ తల్లి బిడ్డలను క్షేమంగా మీ ఇంటికాడ దించుతున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమే కదా అని గుర్తు చేశారు. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే వృద్ధాప్య పెన్షన్‌ను రూ.2000 నుండి రూ.5000, వికలాంగుల పెన్షన్‌ను రూ.4000 నుండి రూ.6000 పెంచుబోతు న్నామన్నారు. అంతేకాకుండా సౌభాగ్యలక్ష్మీ పథకం క్రింద ప్రతీ మహిళకు రూ.3000 ఇవ్వబోతున్నామన్నారు. కేవలం రూ.400 లకే గ్యాస్ సిలిండర్‌ను అందించ బోతున్నామన్నారు. ఇప్పటి వరకు భూమి ఉన్న రైతు చనిపోతే రైతు భీమా క్రింద ఎలాగైతే రూ.5,00,000 ఇస్తున్నారో అలాగే కేసిఆర్ భీమా ప్రతీ ఇంటికి దీపం పథకం పేర దురదృష్ట వశాత్తు రేషన్‌కార్డు ఉన్న వారు ఎవరైనా చనిపోతే భూమి లేకున్నా ఆ కుటుంబం ఆగం కాకుండా రూ.5,00,000 ఇవ్వబోతున్నా మని తెలియజేశారు. ఇప్పటి వరకు రూ.5,00,000 ఉన్న కేసిఆర్ ఆరోగ్యశ్రీని రూ.15,00,000 ఇవ్వబోతు న్నామని ఈ మొత్తాన్ని మీరు ఏ ఆసుపత్రులలో అయినా మీ ట్రీట్‌మెంట్ కొరకు వాడు కోవచ్చన్నారు. అదేవిధంగా రైతుబంధు పెట్టుబడి సాయాన్ని రూ.16,000 పెంచబోతున్నామని, అన్నపూర్ణ పథకం క్రింద సన్నబియ్యాన్ని కేసిఆర్ ఇవ్వబోతున్నారన్నారు. గృహలక్ష్మీ, బీసీబంధు కొరకు ఎవరైతే దరఖాస్తు చేసుకున్నారో వారందరికి లబ్ధిని చేకూరుస్తానని మాట ఇస్తున్నానన్నారు. ఇప్పటి వరకు కేసిఆర్ రూ.19000 కోట్ల రైతు ఋణమాఫీ చేశారని గుర్తు చేశారు. మీకు మాట ఇస్తున్న మిగిలి పోయిన రోడ్లను, కుల సంఘాల భవనాలను, గుళ్లను నేను కంప్లీట్ చేస్తానని భూలక్ష్మీ సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నానని అన్నారు. మన ఉర్లో కళ్యాణలక్ష్మీ చెక్కులను మీ ఇండ్లకు తెచ్చి ఇచ్చిన, సీఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులను మీ ఇండ్లకు తెచ్చి ఇచ్చిన , ఎవరైనా చనిపోతే వచ్చి పరామర్శించినా, పెండ్లిండ్లకు పిలిస్తే వచ్చి ఆశీర్వదించినా..అక్కా చెల్లెల్లారా, అన్నా తమ్ముల్లారా.... నా భార్య అనారోగ్య కారణాల వలన ఈ రోజు ప్రచారానికి రాలేక పోయింది అయినా మీ అందరిని ఒక్క మాట అడగమంది..కొంగు చాచి తను భిక్షమడుగుతుంది ఒక్క అవకాశం ఇవ్వమని మీ కళ్ల ముందు తిరుగుతున్న బిడ్డను నేను ఇప్పటి ఎమ్ఎల్ఏకి ఏడు సార్లు అవకాశం ఇచ్చారు..దయచేసి ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి..నన్ను గెలిపిస్తే వెయ్యి కోట్లతో నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలను చేతులు జోడించి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా జెడ్‌పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, రైతు సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వాల పాలనలో జరగని అభివృద్ధి 9 ఏళ్ళల్లో బిఆర్ఎస్‌తోనే జరిగింది

**-ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :





గత ప్రభుత్వాల పాలనలో జరగని అభివృద్ధి 9 ఏళ్ళల్లో బిఆర్ఎస్‌తోనే జరిగిందని కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యమని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విమర్శించారు. శుక్రవారం మెట్‌పల్లి-కోరుట్ల మధ్యలో గల పెద్దగుండులో బిఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ జరరగా ముఖ్య అతిథిగా హాజరైన సిఎం కెసిఆర్ మాట్లాడుతూ ప్రజలంతా అభివృద్ధికే పట్టం కట్టాలని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి అనే మాట వచ్చిందంటే అది బిఆర్ఎస్ పార్టీ మూలంగానే అని తెలిపారు. కాంగ్రెస్ ఆధికారంలోకి వస్తే కరెంట్ కోతలేనని, ధరణి పనిచేయదని మళ్ళీ రాష్ట్రం అధోగతి పోవడమే తప్ప అభివృద్ధికి తావు ఉండదని రైతుల కష్టాలు మళ్ళీ మొదలవుతాయని ధరణి అధారంగానే రైతు బంధు, రైతు భరోసా, రైతు భీమా అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి బిఆర్ఎస్ ప్రభుత్వం 24గం.ల కరెంట్ అందిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం 3గంటల విద్యుత్ సరఫరా సరిపోతుందని చెప్పడం గమనించాలన్నారు. కాంగ్రెస్ 50ఏళ్ళల్లో చేయలేని అభివృద్ధి కేవలం 9సంలలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో నెం.1 స్థానంలో నిలిచిందని రాష్ట్రంలో వ్యవసాయానికి ప్రాజెక్టులతో నీళ్ళకు ఎక్కడా డోకా లేకుండా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో బిడీ కార్మికులు ఇక్కడి ప్రాంతంలో చాలా మంది ఉంటారాని, వారి కష్టాలు చూసి నెలకు పెన్సన్ రూ.2వేలకు పెంచామని, కొత్త బిడీ కాఇర్మకులకు కూడా పెన్సన్లు అందజేయనున్నట్లు తెలిపారు. మండల కేంద్రాన్ని అనువైనదిగా గుర్తించి మండలంగా ప్రకటించిన్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే రాష్ట్రం అభివృద్ధి పథంలో సాగిందన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు హాయంలో చాలా అభివృద్ధి జరిగిందని నాటి కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి అధోగతిలా ఉండేదన్నారు. అలాగే ఎమ్మెల్యే తనయుడు ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్‌ని ప్రజలు ఆశీర్వాదించాలని మరింత అభివృద్ధికై భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మ ంత్రులు కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ రమణ, జగిత్యాల జడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ స్పీకర్ నాయిని నరి ్సంహారావు, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్, మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## గల్ఫ్ సేవా సమితి ఆర్థికసాయం

కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త



మండలంలోని రాజలింగంపేట్ అనుబంధ గ్రామమైన రత్నాలపల్ల గ్రామానికి చెందిన ఒల్లెం మంజుల 4సంవత్సరాల కూతురు, 45రోజుల కొడుకు ఉన్నాడు. కాగా మంజులకు తెల్లరక్తకణాలు ఎక్కువై, ఎర్ర రక్తకణాలు తక్కువ కావడంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత నెల 25న మృతి చెందారు. విషయం తెలుసుకున్న గల్ఫ్ సేవా సమితి సభ్యులు, గ్రామస్థులు రూ. 60వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## టీషర్ట్‌లపై ప్రభుత్వ పథకాలు ముద్రించి ప్రచారం

**- కమలాకర్‌రెడ్డి కృషి అభినందనీయం**
**- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కొత్త మ్యానిఫెస్టోతో కూడిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను టీ షర్ట్‌పై ముద్రించి ప్రజలకు తీసుకెళ్తున్న గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన కెటిఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు లక్కిరెడ్డి కమలార్‌రెడ్డి కృషి అభినందనీయమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం వేములవాడలో కమలాకర్‌రెడ్డి సొంత ఖర్చులతో ముద్రించిన 500 టీషర్ట్సలను వినోద్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి ఆలోచనలతో ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకువెళ్లేలా చొరవ చూపిన కమలాకర్‌కు అభినందనలు తెలిపారు. యువతకు టీ షర్ట్స్ అందిస్తు వారిని ప్రచారంలోకి దింపితే ప్రజలకు మరింత చేరువవుతామన్నారు. ప్రతి గడపగడపకు సంక్షేమ పథకాలు అందాయని కెసిఆర్ పథకం అందని ఇళ్లు లేదన్నారు. కార్యక్రమంలో వేములవాడ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లక్ష్మినరసింహారావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని వెంపల్లి గ్రామంలో గుమ్మల ఎర్రన్న(70) ఆనారోగ్యం కారణంగా శుక్రవారం మృతి చెందగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సాయంగా రూ.10వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజనర్సయ్య, ఎంపిటిసి భూమి రాజేంధర్, వార్డు సభ్యురాలు మనశ్విని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# నా ఆరాధ్య దైవం శ్రీరాముడు

**-కాంగ్రెస్ గెలుపు ఖాయం**
**-7న నామినేషన్‌కు వేలాదిగా తరలిరావాలి**
**-జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఖాయం**
**-ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



నా ఆరాధ్య దైవం శ్రీరామచంద్రుడని అందుకే ఈనెల 7న మంగళవారం నామినేషన్ వేస్తున్నానని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుక్రవారం జగిత్యాల పట్టణ ముఖ్య కార్యకర్తలు,నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం, వ్యూహాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ చేపట్టే కార్యక్రమాలు వివరించాలి. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్‌పార్టీ గాలి వీస్తోందని, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా ముమ్మరంగా ప్రచారం చేస్తుండడంపై జీవన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నా ఆరాధ్య దైవం శ్రీరామ చంద్రమూర్తి ఈనెల 7న మంగళవారం నామినేషన్ వేస్తామని, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. గ్రామాల్లో దేవాలయాలు నిర్మాణాల కోసం కాంగ్రెస్‌పార్టీ అధిక నిధులు వెచ్చించిందని గుర్తు చేశారు. ఎదుటి మతాలను గౌరవించే వారే తన మతాన్ని గౌరవిస్తారని అన్నారు. అభివృద్ధి ప్రజల హక్కు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మా జన్మహక్కు అని నినాదించామని రాజీవ్ ఆరోగ్యశ్రీతో ఉచిత వైద్యం అందించామన్నారు. నిత్యావసర వస్తువులు రేషన్‌కార్డులు ఇచ్చినామని నేడు ఇళ్ల నిర్మాణం చేపడితే నేడు ఇళ్ల నిర్మాణాలు లేవని అన్నారు. కాంగ్రెస్ స్వయం ఉపాధి పథకాలకు నిధులు మంజూరు చేసింది. దళితబంధు, మైనార్టీ,బిసి బంధు నామమాత్రపు సాయం అన్నారు. తెలంగాణ వస్తే విద్యార్థులకు సమాన మైన విద్యావకాశాలు ఇంటికి ఉపాధి లభిస్తుందని భావిస్తే ఉద్యోగాలు కల్పన లేదు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీలు కూడా చేపట్టలేదని బిస్వాల్ కమిటీ నివేదిక ఇచ్చి,ఏడాది గడుస్తున్నా నేటికి ఉద్యోగాలు భర్తీ కాలేదన్నారు. ఇంటింటా నిరుద్యోగ యువతీ, యువకులు ఉన్నారు. కెసిఆర్ ఏది అడిగినా పెన్షన్ ఇస్తున్నా అంటరు కొట్లాడి తెలంగాణ తెచ్చుకుంది పెన్షన్ కోసమేనా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అభివృద్ధి, సంక్షేమమే కాదు నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గ్రామాల్లో గల్ఫ్ వెళ్లని ఇల్లు లేదు. ప్రతి గ్రామంలో కనీసం 10 నుండి 20 శాతం కార్మికులు గల్ఫ్ వెళ్లాల్సిన అవసరం ఏమిటని అన్నారు. ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఇందుకేనా పదేళ్లలో రెండు వేల మంది గల్ఫ్ నుండి శవపేటికలు వచ్చాయి. ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లి, ఆత్మస్థైర్యం కోల్పోయి ఆత్మ బలిదానాలకు పాల్పడుతున్న వారికి పదేళ్ల నుండి ఒక్క రూపాయి సాయం అందించారా అని ప్రశ్నించారు. గల్ఫ్ కార్మికులు పదేళ్లలో సుమారు రూ.1 కోట్ల విదేశీ మారక ద్రవ్యం సమకూర్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి రూ.10 వేల కోట్ల ఆదాయం సమకూర్చితే, గల్ఫ్ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబద్ధత గల పార్టీ కాంగ్రెస్‌పార్టీ. దళితులకు కేటాయించిన నిధులు అవే సంవత్సరంలో నిధులు వెచ్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యకర్తలు, నాయకులు, సమిష్టిగా కాంగ్రెస్‌పార్టీ విజయానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దిశా నిర్దేశం చేశారు.

## జిల్లా న్యాయస్థానంతో ప్రజలకు సత్వర న్యాయం

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఏర్పాటుతోనే జిల్లా న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కోర్టుతో ప్రజలకు సత్వర న్యాయసేవలు అందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల బార్ అసోసియేషన్‌కు చెందిన పలువురు యువ న్యాయవాదులు శుక్రవారం బిఆర్ఎస్‌లో చేరగా, వీరికి జగిత్యాల ఎమ్మెల్యే గులాభి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఏర్పాటుతో జిల్లా కోర్టు,పోక్సో కోర్టుతో పాటు ఏడు కోర్టులకు నూతనంగా వచ్చాయన్నారు. కోర్టుల భవనాల కోసం స్థలాన్ని సైతం కేటాయించామన్నారు. జిల్లా కోర్టులో కేసుంటే గతంలో మన న్యాయవాదులు, కక్షిదారులు పాత జిల్లా కేంద్రానికి వెళ్లేవారిని, కాని జిల్లా కోర్టు ఏర్పాటుతో న్యాయవాదులకు, కక్షిదారులకు దూరాభావం తగ్గిందన్నారు. ఏడు కోర్టుల ఏర్పాటుతో జిల్లా కేంద్రానికి నిరంతరం వేలాదిమంది జనం వచ్చిపోయే వారతో కోర్టు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చిరువ్యాపారులు సైతం లాభపడుతున్నారన్నారు. నిరాదరణ, నిర్లక్ష్యనికి గురైన జగిత్యాల పట్టణాన్ని విద్య, వైద్యం, వ్యవసాయం, మౌలిక వసతుల కల్పనలో జగిత్యాలను అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. గతంలో ఒక్కటే పార్కు ఉండేదని, కానీ ఇప్పుడు అనేక చోట్ల పార్కులు ఏర్పాటు చేశామని అన్నారు. శుక్రవారం పార్టీలో చేరిన వారిలో ఎరుపటి మహేంధర్, బాలె ప్రవీణ్, గుగ్గిల్ల



రాజేంధర్, విశ్వ దత్తు, లింగంపల్లి సురేష్, చెట్టె రాజ్‌కుమార్, ఎండి అక్బర్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు మెట్ట మహస్త్రం దర్, చీటి రామకృష్ణారావు, పార్టీ పట్టణాధ్యక్షుడు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనందరావు, రామిడి జగన్, సద్దాం, సురేష్, బెజ్జారపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో యువకులు చేరిక

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 1వ వార్డుకి చెందిన 35 మంది, సారంగాపూర్ పట్టణానికి చెందిన పలు వురు యువకులు భార తప్రధాని నరేంద్రమోడీ అభి వృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల పట్టణ బిజెపి అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.భోగ శ్రావణి. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నలువాల అశోక్ పట్టణ బిజెపి ఉపాధ్యాక్షుడు గాదాసు రాజేంధర్, ఉపాధ్యాక్షుడు మల్లేశం, పవన్‌సింగ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం, ఐటీ సెల్ ప్రేమ్‌సాగర్, దిటి వెంకటేష్, నగేష్‌రెడ్డి, దైవాల రాజుకుమార్, మద్దివేని అనిల్, సంబు మహేష్, నందేల మహేష్, మడిగెల రాజు, అక్కినపల్లి మధు, సాయికృష్ణ, రమేష్, సందీప్, సహీర్, నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొడిమ్యాల,ప్రభాతవార్త :



వానకాలం 2023 సీజన్‌కుగాను కొడిమ్యాల మండలంలో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తిప్పాయపల్లి, చెప్యాల, అప్పారావు పేట, కొడిమ్యాల, రామ్సాగర్, హిమ్మత్‌రావుపేట్ చింతలపల్లి గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి పర్లపల్లి జ్యోతి, మండల సెర్ప్ ఇంచార్జి ఎపిఎం వొడ్నాల రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్యాడ్ క్లీనర్ల ద్వారా శుద్ధి చేసుకోవాలన్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని చెప్పారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ కొనుగోలు నిర్వహించాలని కేంద్ర నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిలు శ్రీనివాస్, వీరకుమార్, స్వరూప, ఏఈవోలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీలత, గ్రీష్మ, పంచాయతీ కార్యదర్శులు బుచ్చయ్య, పావని, శేఖర్, వివోఏలు సుజాత, మంజుల, మౌనిక, స్వప్న, వాసవి, సిఆర్‌పిలు రాజు, జితేంధర్, గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు కొనుగోలు కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ధరూర్‌లో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



శాసనసభ ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా గ్రామీణ మండలం ధరూర్ గ్రామంలో ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ ఆరు హామీల అభయహస్తం పథకం అమలు గురించి వివరిస్తూ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి టి.జీవన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించాలని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గొల్లపల్లి పట్టణంలో సిఎం కెసిఆర్‌కు పాలాభిషేకం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ధర్మపురిలో గురువారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్‌ను మరొకసారి ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత ధర్మపురిలో దళితుల అందరికీ ఏకకాలంలో దళితబంధు ఇస్తానని చెప్పిన శుభపరిణామాన శుక్రవారం గొల్లపల్లి పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్, కొప్పుల ఈశ్వర్, ఎంపి వెంకటేష్‌నేతకి పాలాభిషేకం చేసిన బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు తాండ్ర కిరణ్, ఉపాధ్యాక్షులు దావుల రాకేష్‌కుమార్, కార్యదర్శి నలువాల అంజయ్య, తాండ్ర పవన్, జేరిపోతుల అంజిబాబు, తుడుం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పాలాభిషేకం

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ఎండపల్లి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీర్వాద యాత్రలో భాగంగా కొప్పుల ఈశ్వర్ అని హుజురాబాద్‌లో దళితబంధు ఒకేసారి అన్ని కుటుంబాలకు అందించిన విధంగా ధర్మపురిలో కూడా ఒకేసారి అందరికి అందిస్తానని హామీ ఇచ్చిన సందర్భంగా శుక్రవారం ఎండపల్లి బిఆర్ఎస్‌పార్టీ నాయకులు సిఎం కెసిఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, ఏలేటి కృష్ణారెడ్డి, గూడ రామ్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిరంజీవి, మేకల అంజయ్య, జిరెడ్డి మహేంధర్‌రెడ్డి, మామిడిపల్లి రామయ్య, మాజీ ఎంపిటిసి గంగయ్య, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న నేత సిఎం కెసిఆర్

**- ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



గోదావరిఖని, ప్రభాతవార్త.

మానవీయ కోణంలో ఆలోచన చేసే మనసున్న నేత సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ మహిళా కార్మికుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలువాలని జిల్లా కేంద్రాలకే పరిమితం అయిన మెడికల్ కళాశాలను సిఎం కెసిఆర్‌ను మెప్పించి, ఒప్పించి రామగుండంలో ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. నా ఆడ బిడ్డలంతా ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించాలని, నా కుటుంబంలో జరిగిన విధంగా మరే కుటుంబంలో జరగవద్దని అన్నారు. రామగుండంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గమైన ప్రచారాలు చేస్తుందని అన్నారు. తెలంగాణ భవితకు భరోసాగా, సబ్బండ వర్గాలకు లబ్ధి చేకూరేలా బిఆర్ఎస్ మేనిఫెస్టోను సిఎం కెసిఆర్ రూపొందించారని, ఇది ప్రజా ఆమోద యోగ్యమైన మేనిఫెస్టో అని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ మేనిఫెస్టోను రూపొందించారని అన్నారు. ప్రజలందరూ మళ్లీ తమకు మద్దతుగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం 5వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శంకరయ్య, అడిచర్ల రాజేశం, బూట్ల శంకర్, మహిళలు కవిత, సావిత్రి, కమలతోపాటు 30 మంది బిఆర్ఎస్‌లో చేరగా, వారికి ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో రామగుండం బిఆర్ఎస్ ఎన్నికల ఇన్‌ఛార్జి నారదాసు లక్ష్మణ్ రావు, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, నాయకులు కౌశిక హరి, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కల్వచర్ల కృష్ణవేణి భూమయ్య, నాయకులు జాహిద్ పాషా, జెవి రాజు, మహేందర్ తదితరులున్నారు.

# జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా రామాంజనేయులు

మల్యాల, ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా మల్యాల మండల కేంద్రానికి చెందిన దూడం రామాంజనేయులు ను నియమించారు. ఈ మేరకు రామాంజనేయులు జిల్లా అధ్యక్షులు మధుసూదన్ నియమించారు. నియామక పత్రాన్ని జగిత్యాల పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత రెడ్డి, మాజీ ఎంపిపి ఆదిరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ.... తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్సీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీ, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సెప్టో బాల్ రాష్ట్ర జట్ల ఎంపిక పోటీలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



తెలంగాణ సెప్టో బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సిఇఆర్ క్లబ్‌లో 5వ సీనియర్, 2వ సబ్ జూనియర్ బాల బాలికల రాష్ట్ర జట్ల ఎంపిక పోటీలు శుక్రవారం జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఓసిపి 1 హెచ్ఓడి బేస్ వర్క్‌షాప్ జిఎస్.నజీర్ అహ్మద్, సౌత్ జోన్ చైర్మన్ జక్కుల దామోదర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఆటల్లో బాగా రాణించాలని, క్రీడాకారులు నిత్యం సాధన చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా అవ్వడమే కాకుండా, నైపుణ్యం సాధిస్తారని అన్నారు. సెప్టోబాల్ క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ పోటీల్లో ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 15 నుంచి 17 వరకు పంజాబ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఓదెలు యాదవ్, సత్యనారాయణ, నవీన్, భీమేష్, అంజయ్య, యశ్వంత్, ప్రవంతి తదితరులున్నారు.

# రామగుండం నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మొతుకు అవినాష్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా మొతుకు అవినాష్ నియమితులయ్యారు. ఈ మేరకు నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నజీమొద్దీన్ ఉత్తర్వులు జారీ చేయగా, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా శుక్రవారం ఆయన నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డికి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్‌కు, కార్పొరేటర్ శంకర్ నాయక్‌కు, నాయకులు హరిహరణ్, దేవనపల్లి చక్రపణి, మార్క రాజు, సారయ్య నాయక్, తిరుపతి రెడ్డి, గడ్డం తిరుపతి, కిసాన్ నాయక్, అనుము రాములు, సునీత, సాంబయ్య, యాదగిరి, తిరుపతి, వీరారెడ్డి, కేశవులు, సల్లవుద్దీన్, సంపత్ రెడ్డి, దుర్గా ప్రసాద్, రమేష్ రెడ్డి, సదానందంలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ నాయకుల ప్రచారం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేసేందుకు ప్రవేశపెట్టిన హామీలకు సంబంధించిన ఆరు గ్యారంటీల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని, అంతేకాకుండా రాహుల్ గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న మేడిపల్లి సత్యంను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కటకం వినయ్ తో పాటు ఎండి. ఇమామ్, నక్క అనిల్, శేషి, మారుతి, ప్రశాంత్, సంజీవ్ పాల్గొన్నారు.

# మద్యం అక్రమ నిల్వలపై సమాచారం ఇవ్వండి

కోరుట్ల, ప్రభాతవార్త



మెట్‌పల్లి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కోరుట్ల, మల్లాపూర్, మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్ మండలాల్లో అక్రమంగా మద్యం నిల్వ చేసినా, గుడుంబా అమ్మకాలు జరిగుతున్నట్లు గుర్తిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 18004252523నెంబర్‌కు ఫోన్ చేసిన సమాచారం ఇవ్వాలని ఎక్సైజ్ సీఐ రాధ తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో 79కేసులు నమోదు చేసిన 17మందిని అరెస్ట్ చేశామని, వారి నుండి 440లీటర్ల గుడుంబా, 160కిలోల బెల్లం, ద్విచక్రవాహనం, 134లీటర్ల మద్యం స్వాధీం చేసుకున్నామన్నారు. 31,665లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామన్నారు. పలు కేసుల్లో పట్టుబడ్డ 26మందిని బైండోవర్ చేశామని, నిబంధనలను ఉల్లంఘిస్తే సంవత్సరం జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానాలు విధిస్తామన్నారు.

# ఇద్దరు వ్యక్తులకు కౌన్సిలింగ్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామానికి చెందిన అందుర్తి అంజయ్య, బొల్లె రవిలు వ్యక్తిగత కక్షల కారణంగా తీవ్రవాద జనశక్తి మావోయిస్టుల వైపు ఆకర్షితులై అందులో చేరేందుకు ప్రయత్నించినట్లు డీఎస్పీ రవీంద్రరెడ్డి, సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం మావోయిస్టుల వైపు ఆకర్షితులైన సమాచారం మేరకు అంజయ్య, రవిలను పట్టుకొని మళ్లీ అలాంటి ప్రయత్నాలు చేయకుండా, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రయత్నాలు చేయకుండా తహశీల్దార్ ముందు బైండోవర్ చేశామన్నారు. వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం తీవ్రవాదులను ఆశ్రయించవద్దని, ఎలాంటి సమస్యలున్నా పోలీసులను సంప్రదించాలని కోరారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఆర్‌డివో పిడి. శ్రీధర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల పరిధిలో ఐకెపి ద్వారా కొనుగోలు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం డిఆర్‌డివో శ్రీధర్ ప్రారంభించారు. ఓదెల గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్ ప్రారంభించారు. అనంతరం డిఆర్‌డివో శ్రీధర్ మాట్లాడుతూ.... వరి ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధరకు అమ్ముకోవాలని దళారులకు నమ్మి మోసపోవద్దని, అలాగే ధాన్యాన్ని తూర్పారపట్టి తూకం వేయాలని, ఏ గ్రేడ్ ధాన్యానికి 2203, సాధారణ గ్రేడ్ రకానికి 2183 మద్దతు ధర ఇవ్వడం జరుగుతుందని వారన్నారు. అలాగే మండలంలోని కొలనూర్, గోపరపల్లి, హరిపురం, నాంసానిపల్లి, అబ్బిడిపల్లి, భీమరపల్లి, పొత్కపల్లి, జీలకుంట, భయమ్మపల్లి, ఇందుర్తి, మడక, కనగర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ యాకన్న, డిపిఎం రవి, ఏవో నాగార్జున, ఏపిఎం లతా మంగేశ్వరి, ఆర్ఐ రాజేందర్, ఏఈవోలు కిరణ్, సంధ్య, సతీష్, సిసిలు మారేళ్ళ శ్రీనివాస్, పాలితం మల్లయ్య, విజయ, రాజకుమారి, కొమురయ్య, పవన్, కుమార్, భవాని, బుకీపర్లు వనజ, సునీత, రాజు, రమ, ప్రశాంత్, లక్ష్మి, కమిటి మెంబర్లు, హమాలీ కార్మికులు, రైతులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ ని బాధితునికి అప్పగించిన ఎస్ఐ

జూలపల్లి, ప్రభాత వార్త:

జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చీమల పేటకు చెందిన అముండ్ల అశోక్ అనే వ్యక్తి ఫోన్ చీమల పేట నుండి జూలపల్లి వెళ్ళే దారిలో పడిపోవడంతో జూలపల్లి పోలీసులకు కంప్లైంట్ చేశాడు. ఈ సందర్భంగా పోలీసులు సిఈఐఆర్ పోర్టర్ లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని గుర్తించి శుక్రవారం జూలపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఏ. వెంకట కృష్ణ బాధితునికి ఫోన్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.... ఎవరైనా వారి సెల్‌ఫోన్ ను పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలు సిఈఐఆర్ పోర్టర్ లో నమోదు చేసుకోగలరని, ఈ పోర్టర్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని, ఈ అవకాశం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. అదే విధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్, అనుమానిత వస్తువులు, లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లయితే వాటిని సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని తెలిపారు

# కొనసాగుతున్న కారు జోరుతో ప్రతిపక్షాలు బేజారు

**- సతీషన్నకే మా ఓటు అంటూ సైరన్ మోగించిన సైదాపూర్**
**- ఉద్యమ నాయకుడు కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని 3వ సారి గెలిపించుకోవాలి**

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలం రాయికల్, రాయికల్ తండా, నల్లాని తండా, ఘణపూర్ తండా, ఘణపూర్, వెంకటేశ్వర పల్లి, ఆకునూర్, గూడెం, పెర్కపల్లి, సర్వాయిపేట అలాగే అనుబంధ గ్రామం శివరాంపల్లిలలో హుస్నాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జీ మాజీ మంత్రి పెద్దిరెడ్డిలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణ పరిస్థితి ఏ విధంగా ఉండేది... తెలంగాణ వచ్చిన తర్వాత ఏ విధంగా బాగుపడ్డాము ప్రజలంతా ఆలోచించుకోవాలని, పనిచేసే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని, ఉద్యమ నాయకుడు కేసీఆర్ ను, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని తెలిపారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలని పిలుపు నిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కాంగ్రెస్, బిజెపి పార్టీలు దేశంలో పరిపాలన సాగిస్తున్నారని వారు ఎలాంటి అభివృద్ధి చేయలేదని, కేవలం ఓట్లు, సీట్లు, అధికారం చేజిక్కించుకోవడానికి పరిమితమయ్యారని అన్నారు. ఏనాడు ప్రజలను పట్టించుకోలేదని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టుకున్నామని తెలిపారు. ప్రజలందరూ ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజయ్య, ఎంపిపి ప్రభాకర్ రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్ గోపాల్ రావు, మండల పరిషత్ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, అనిత రవీందర్ రెడ్డి, అక్షయ శ్రీనివాస్, పద్మజ కొమురయ్య, బాతుల కొమురయ్య, ఏనుగుల ఐలయ్య, పిల్లి కొమురయ్య, మెరుగు శ్రీనివాస్, శ్యాం, సంపత్, కొమురయ్య రెడ్డి, రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, పాపయ్య, రాములు, సీనియర్ నాయకులు వీరారెడ్డి, రాజిరెడ్డి, తిరుపతి రెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, యాదగిరి, శంకరయ్య, మోహన్, కుమార్, రమేష్, సదాశివ, రాజ్ కుమార్, రమేష్, తిరుపతి, భాస్కర్, కిరణ్; కుమార్, మహిళా నాయకురాలు సరోజన, ఎల్లవ్వ, పద్మజ, నిర్మల, పద్మ, భాగ్యలక్ష్మి, ప్రమీల, మాజీ జడ్పిటిసి సభ్యులు బెదరకోట రవీందర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్నికల ప్రచార ర్యాలీని విజయవంతం చేసి అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, వృద్ధులు, టిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కేసీఆర్, సతీష్ బాబులను గెలిపిస్తామని భరోసా ఇచ్చారని పిలుపునిచ్చారు. కాగా బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి ఆకునూర్ గ్రామ పంచాయతీ నుండి ఆకునూర్ ఎంపిటిసి అనిత రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 40 మంది టిఆర్ఎస్‌లో చేరారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంతో అన్ని వర్గాలకు మేలు

**- విజ్జన్నకు మంగళహారతులతో ఘన స్వాగతం పలికిన మహిళలు**

ఓదెల, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం విజయ రమణరావు చేశారు. ఈ సందర్భంగా హరిపురం గ్రామానికి చేరుకున్న విజయ రమణ రావుకు మంగళహారతులతో ఘనంగా మహిళలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విజయ రమణ రావు మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహాలక్ష్మి పథకంతో పాటు ప్రతి ఇంటికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ప్రతి మహిళకు రూ. 2500 నగదు, రూ. 500 లకే గ్యాస్ అందిస్తామని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, రాష్ట్రంలోని ప్రజలందరికి ఆరోగ్య శ్రీ పథకం ద్వారా 10 లక్షల వైద్యం అందించడంతో పాటు విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తామని తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు లేని నిరుపేదలకు 5 లక్షలతో ఇళ్ళ నిర్మాణం చేపడతామని తెలిపారు. మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ద్వారా రైతులకు, కౌలు రైతులకు ఎకరాకు 15వేలు, వ్యవసాయ కూలీలకు 12వేలు, వరి క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్, యువ వికాస పథకం ద్వారా విద్యర్థులకు ఐదు లక్షల విద్య భరోసా రుణం, చేయూత పథకం ద్వారా 4000 పింఛన్ అందిస్తామని అన్నారు. ఈ బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి చేస్తున్న మోసాలను గ్రామస్థులకు వివరించారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు సంజీవ రెడ్డి, శ్రీనివాస్, సదయ్య, సంతోష్, కృష్ణస్వామి, మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు



# బిజెపి పార్టీకి లగిశెట్టి శ్రీనివాస్ రాజీనామా

**- స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటా**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 03, ప్రభాతవార్త ః

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్ ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది మాసాల క్రితం అప్పటి రాష్ట్ర అద్యక్షులు, ప్రస్తుత జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ చెప్పడంతో పార్టీలో చేరడం జరిగిందన్నారు. సిరిసిల్లలో రానున్న రోజుల్లో బిసీలకు పెద్దపీత వేస్తున్నామని చెప్పడంతో బిజెపిలో చేరడం జరిగిందన్నారు. అప్పటి నుంచి నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతానికి తాను కృషి చేసినట్లు వివరించారు. తాను సిరిసిల్ల నియోజకవర్గం నుంచి పార్టీ టికెట్ ఆశించానని అది కాకుండ ప్యారాచూట్ లాగా వరంగల్‌కు సంబందించిన రాణిరుద్రమకు ఇచ్చారని తెలిపారు. ఇక్కడ పెద్ద ఎత్తున ఉన్న పద్మశాలీ సామాజిక వర్గం, బిసీలు 80 శాతం ఉండగా స్థానికేతరాలైన అభ్యర్థికి టికెట్ ఇవ్వడంతో బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తాను సిరిసిల్లలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో దిగుతున్నట్లు తెలిపారు. సిరిసిల్లలో 80 వేలకు పైగా పద్మశాలీ ఓట్లు ఉన్నాయని అలాగే బిసీలకు చెందిన వారు కూడ తనకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. బిసీ బిడ్డగా తనను ఆదరించాలని ఆయన కోరారు. ఇప్పటి వరకు ఇక్కడ బిసీ అభ్యర్థులు ఎమ్మెల్యేగా ఎన్నిక కాలేదని ప్రజలందరు స్థానికున్ని తనను గెలింపించాలని కోరారు.




# పిరమిడ్ పార్టీ నుండి నామినేషన్ వేసిన డాక్టర్ సత్యనారాయణమూర్తి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరమిడ్ పార్టీ నుండి డాక్టర్ వి.సత్యనారాయణమూర్తి శుక్రవారం నామినేషన్ వేశారు. జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌర స్తాలో గల ఆర్డీవో కార్యాల యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలు అందజే శారు. కాగా జగిత్యాల నియో జకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక నామినేషన్ వేయడం జరిగింది.



## రాజన్న సిరిసిల్ల వార్త



# 34 వార్డులో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః



ఎన్నికల ప్రచారంలో బాగంగా సిరిసిల్ల పట్టణంలోని 34వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. శుక్రవారం వార్డు కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్ ఆద్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గత మూడు రోజులుగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో కనివిని ఎరుగని విదంగా అభివృద్ధి కెటిఆర్ చేశారని కీర్తన సందీప్ వివరించారు. నేత కార్మికులకు అండగా నిలిచి వారికి పని కల్పించిన నాయకుడు కెటిఆర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కౌన్సిలర్ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండల ఆంధ్రజ్యోతి దినపత్రిక,సీనియర్ విలేఖరి కంచర్ల రాములు తల్లి కంచర్ల లక్ష్మి (95) బుధవారం మృతి చెందగా రాములును శుక్రవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పునుగోటి కృష్ణారావు,ప్యాక్స్ చైర్మన్ మేనేని రాజనర్సింగ రావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,బారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్,కో ఆప్షన్ సభ్యులు నసిరుద్దీన్,నాయకులు ఏలేటి నర్సింహారెడ్డి, కొత్తూరి స్వామి,వినోద్,శుఖుర్, అవినాష్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, సల్మాన్,నేరెల్ల మహేష్,ఆనందం,నారాయణ,భాస్కర్,కోలాపురం రమేష్, కాయితరాజు,సాగర్,సంతోష్,చందు,తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఆశయాలను కొనసాగిస్తా...

**- మాజీ తెలంగాణ సాంస్కృతిక సారథి కల్లూరి ఆనంద్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశయాలను కొనసాగిస్తానని మాజీ తెలంగాణ సాంస్కృతిక సారథి కల్లూరి ఆనంద్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, గతంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ పిలుపునిచ్చాడని, ఆయన శిశ్యునిగా ఆయన ఆశయాల బాటలో ప్రయాణించడానికి నాకు ప్రభుత్వ కళాకారునిగా ఉద్యోగం ఆటంకంగా ఉందని, కాబట్టి తాను 02.11.2023న గద్దర సమాధి వద్ద నివాళి అర్పించి, నా ఉద్యోగానికి రాజీనామా చేశానని తెలిపారు. నా రాజీనామా లేఖను టిఎస్ఎస్ చైర్మన్‌కు మెయిన్ ద్వారా పంపానని, ఇక మీదట తాను టిఎస్ఎస్ కళాకారున్ని కాదని ఆయన స్పష్టం చేశారు. ఇక నుంచి గద్దర్ ఆశయాలను నేర్చుకోవడం కోసం కెసిఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం ఆట పాట మాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసి సిఎం కెసిఆర్ ప్రభుత్వ విధానాలను ఎండగట్టి కెసిఆర్‌ను గద్దె దించడానికి పోరాడే శక్తులతో కలిసి పని చేస్తానని తెలిపారు.



# హుజురాబాద్‌లో మొదటిరోజు.. ఒక నామినేషన్ దాఖలు

**- రిటర్నింగ్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా 31-హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి శాసనసభకు పోటీ చేస్తున్న నామినేషన్ మొదటి రోజు ఘట్టంలో హుజురాబాద్ పట్టణానికి చెందిన అభ్యర్థి చింతల అనిల్‌కుమార్ పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరుపున హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నలుగురు అనుచరులతో కలిసివచ్చి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజుకు అందజేసారు. కొద్ది సేపటి తర్వాత కరీంనగర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పమేలా సత్పతి రిటర్నింగ్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయంలో వసతులను పరిశీలించారు. నామినేషన్ పత్రాలను క్షుణంగా పరిశీలించాలి.. ఎన్నికల అధికారిని పమేలా సత్పతి 2023-24 అసెంబ్లీ సాధారణ ఎన్నికల కొరకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేసేటప్పుడు ఆర్‌వోలు ప్రతి డాక్యుమెంట్‌ను క్షుణంగా పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ పమేలా సత్పతి ఆధేశించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ పర్వం శు క్రవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కావడంతో మొదటి రోజు హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో జరిగే నామినేషన్ ప్రక్రియ ఘట్టాన్ని జిల్లా ఎన్నికల అధికారిని, కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నామినేషన్ దాఖలుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలు 2బి లను రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఉచితంగా అందించాలని, నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ జాబితాలను అభ్యర్థులు పరిశీలించుకోడానికి వీలుగా పోలింగ్ కేంద్రాల వారిగా జాబితాను అందుబాటులో ఉంచాలని, ఆన్‌లైన్ ద్వారా పరిశీలించుకునే ఏర్పాట్లు చేయాలని ఆమె తెలిపారు. నామినేషన్ పత్రాల నమోదులో అభ్యర్థులకు సిబ్బంది సహకరించి, ప్రతి కాలం నమోదు చేసేలా చూడాలని ఒకవేళ ఏదైన కాలంలో చెప్పవల్సింది ఏమి లేనప్పుడు లేదు/వర్తించదు. అని ఖచ్చితంగా రాసేలా చూడాలని ఆమె సూచించారు. సిక్యూరిటీ డిపాజిట్ అనంతరం రిటర్నింగ్ అధికారికి అభ్యర్థి నామినేషన్ పత్రాలను సమర్పించినప్పుడు అనెక్జర్ -19, ఫార్మట్-26 అఫిడవిట్, బ్యాంకు ఖాతా, కుల ధృవీకరణ, ఫోటోలు, ఇతర నియోజకవర్గానికి చెందిన వారైతే వారి ఓటు వివరాలు తెలిపే సర్టిఫైడ్ కాపీ, అభ్యర్థి పోటీ చేసే పార్టీ గుర్తులను తెలియజేసారా.. లేదా.. మొదలైనవి, క్షుణంగా పరిశీలించాలని, నామినేషన్ స్వీకరణ అనంతరం స్క్రూటినికి సంబంధించిన సమయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. నామినేషన్ సమర్పించిన అనంతరం అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ, క్యాండెట్ హాండ్ బుక్ మొదలైనవి అందించాలని, నామినేషన్‌తో పాటు అభ్యర్థి సమర్పించిన పత్రాల వివరాలను నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను ఎన్నికల అధికారిని పరిశీలించారు. నామినేషన్ నాటి నుండి అభ్యర్థుల ఖర్చులను రికార్డులో నమోదు చేయాలని ఈ రికార్డులో ఎన్నికల నిర్వహణ ముగిసే వరకు కొనసాగించాలని ఆమె ఆధేశించారు. పార్టీలకు చెందిన వారి ఖర్చులను పార్టీ పేరుతో ఏర్పాటు చేసిన రిజిష్టర్‌లో, ఇండిపెండెట్ అభ్యర్థులకు సంబంధించిన ఖర్చులను షాడో రిజస్టర్‌లో నమోదు చేయాలని ఎన్నికల అధికారిని పమేలా సత్పతి సూచించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవీయ దృక్పథంతో సంక్షేమ పథకాలు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మానవీయ దృక్పథంతో ఆలోచించి ప్రవేశపెట్టారని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలోని బారాసా పార్టీ కార్యాలయంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువారం ధర్మపురిలో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైందని,సుమారు 60 వేల మంది వరకు హాజరయ్యారని అన్నారు.మైదానంలో సుమారు 25 వేల మంది ఉంటే,కళాశాల పక్కన గల రోడ్ల పైన భవనాల పైన సుమారు 35,000 మంది వరకు ఉన్నారని అన్నారు.బారాసా మరోసారి అధికారంలోకి ధర్మపురి నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.గత ప్రభుత్వాల పాలకులు దళితులను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకున్నారని,వారి సంక్షేమం గురించి ఏనాడు పట్టించుకోలేదని ఆరోపించారు.కెసిఆర్ నోట వచ్చిన హామీ ఒక రామబాణం లాంటిదని,ఎన్నికల మేనిఫెస్టోలో లేని పథకాలను సైతం ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అలాంటిది తన నోటి నుండి ప్రకటించిన హామీని తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.దళితులందరూ చాలా వెనుకబడి ఉన్నారని,నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు తప్పకుండా వస్తుందని,తనకు ఇంతకంటే సంతోషకరమైన విషయం ఏముంటుందని,తన జీవితానికి సార్థకత లభించినట్లు అవుతుందని అన్నారు.ఒంటరి మహిళా పథకం అనేది మానవీయ దృక్పథంతో ప్రవేశపెట్టారని ఒంటరి మహిళలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటారని,వారికి అండగా ఉండేందుకు పెన్షన్ అందించాలని ఆలోచనతో ముఖ్యమంత్రి అట్టి పథకాన్ని ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.సిఎం సభ విజయవంతాన్ని చూసి ఓర్వలేకనే ప్రతిపక్ష నాయకులు సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో ప్రజలు తిరిగి బారాసాకే పట్టం కడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,ఎంపిపి చిట్టిబాబు, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ,మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఎఎంసి చైర్మన్ అయ్యో రాజేష్,వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు,బారాసా నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజల బతుకులకు భరోసా కల్పిస్తున్న పార్టీ బిఆర్ఎస్

**- మళ్లీ ఒకసారి బిఆర్ఎస్ గెలుస్తేనే సంక్షేమ పలాలు సక్రమంగా అందుతాయి**

**- బిఆర్ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు**



**వేములవాడ, ప్రభాతవార్త:** పేద ప్రజలతోపాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ అన్ని వర్గాల ప్రజలకు బతుకులపై భరోసా కల్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీకే మళ్లీ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నర్సింహ రావు అన్నారు. గడప గడపకు గులాబీ జెండా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల, చెక్కపల్లి, అచ్చన్నపల్లి గ్రామాల్లో జడ్పి చైర్ పర్సన్ అరుణ రాఘవ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డిలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో గ్రామస్తులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కాక ముందు పరిస్థితులు ఎలా ఉండేవి... నేడు రాష్ట్ర ఏర్పాటు అయిన తరువాత పరిస్థితులు ఎలా ఉన్నాయో ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అడుగడుగునా అన్యాయాలు జరిగితే, నీళ్ల, నిధులు, నియామకాల పేరిట కొట్లాడి సాధించుకున్న తెలంగాణను నేడు సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాట నిజం అవునా కాదా అనే విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. అంతకు ముందు ప్రచారంలో భాగంగా ఆయాగ్రామాలకు వెళ్లిన చల్మెడకు మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఏష వాణి తిరుపతి, ఎంపిపి బండ మల్లేశం యాదవ్, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం, ప్యాక్స్ చైర్మన్ తిరుపతి రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సర్పంచ్‌లు జైపాల్ రెడ్డి, ఎల్లవ్వ దేవరాజు, తిరుపతి, ఎంపిటిసిలు వెలమ నర్సవ్వ బాల్ రెడ్డి, మల్లారం తిరుపతి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హనుమండ్లుతోపాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నాడు బిజెపిలో... నేడు బీఎస్పీలో..
# బిజెపి కౌన్సెలర్ రాజం మహంతా

**ఆహ్వానించిన బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో బిఎస్‌పి రాష్ట్ర కార్యాలయంలో పెద్దపల్లి పట్టణ బిజెపి అధ్యక్షుడు, 16వ వార్డు కౌన్సెలర్ రాజం మహంతా కృష్ణ యాదవ్ బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ సమక్షంలో బిఎస్‌పి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ పెద్దపల్లిలో బీఎస్పీ గెలుపు ఖాయమని అన్నారు. పెద్దపల్లి ప్రజలు ఇంకా కాంగ్రెస్, బిజెపి పార్టీలను నమ్మబోరని, ఎన్నికల సమయంలో నోట్ల కట్టలతో, మద్యంతో, విందులతో ప్రజలను మభ్య పెట్టాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా పెద్దపల్లిలో బీఎస్పీ అభ్యర్థి గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, పెద్దపల్లి కౌన్సెలర్‌పోతని పురుషోత్తం, బొంకూరి సురేందర్, సన్నీ తదితరులున్నారు.

## కేసీఆర్ పంపిన డబ్బులు తీసుకుని
# ధర్మం, న్యాయం వైపు చూసి ఓటేయ్యండి

**- ఈటల జమున**



**వీణవంక, ప్రభాత వార్త:** ప్రజలారా ఈనెలలో జరుగబోయే ఎన్నికల్లో కేసీఆర్ పంపిన డబ్బులు తీసుకుని ధర్మం, న్యాయం వైపు నిలబడే వ్యక్తికి ఓటేయాలని బిజెపి రాష్ట్ర ఎన్నికల కమిటి చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి ఈటల సతీమణి జమున అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని బేతిగల్, కనపర్తి, వల్బాపూర్, నర్సింగాపూర్, లస్మక్కపల్లి గ్రామాలకు ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి జమున రాగా ఆయా గ్రామాల ప్రజలు నేతలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పై గ్రామాల్లో ఆమె మాట్లాడుతూ.... పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో బంగారు తెలంగాణను చేస్తానని, తనకు కుటుంబాన్నే బంగారు తెలంగాణ గా మార్చుకున్నాడు అని అన్నారు. ఈ గ్రామాల్లో ఈటల చేసిన అభివృద్ధే కనిపిస్తోందన్నారు. 24 గంటలు ప్రజా సేవలో ఉంటూ ఆపదలో ఉన్నవారిని అండగా నిలుస్తున్న వ్యక్తి ఈటల రాజేందర్ ని ఆమె అన్నారు. ప్రజల కోసం పని చేసే నాయకుడు కావాలా, ప్రజలను ఇబ్బంది పెట్టే నాయకుడు కావావో ఆలోచించుకోవాలని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గౌతం రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘు, మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి, ఎంపిటిసి మోరే స్వామి, నాయకులు సంపత్ రావు, సారయ్య, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, పంజాల అనిల్, దొమ్మేటి రాజమల్లు, కొమురయ్య, మడూగూరి సమ్మి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ తో వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- ఐఎన్‌టియుసిలో చేరికలు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా ఐఎన్‌టియుసి నాయకులు పని చేయాలని యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సమక్షంలో యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్యక్షతన దాదాపు 20 మంది టిబిజికెఎస్ నాయకులు వివిధ యూనియన్ల నుంచి ఐఎన్‌టియుసిలో చేరారు. ఈ మేరకు గోదావరిఖనిలోని జనక్ భవన్ వద్ద వారికి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కండువా కప్పి ఆహ్వానించారు. చేరిన వారిలో మాతంగి రాయమల్లు, కోట రాజేశం, పులిపాక రాజు, రమేష్, కుమార్, వై.శ్రీనివాస్, టి.అజయ్ కుమార్, ఎం.రవి, సదానందం, ఎం.శ్రీనివాస్ తదితరులున్నారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ రెడ్డి, ధర్మపురి, వంగ లక్ష్మిపతి గౌడ్, అక్బర్ అలీ, వడ్డెపల్లి దాస్, శ్రీనివాస్, పోచయ్య, అల్లా వుద్దీన్, మార్కండేయ, భాస్కర్, గంగాధర్, రాజయ్య, చారి తదితరులున్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి




**కరీంనగర్ రూరల్ ప్రభాతవార్త:** జిల్లాలో ఈ ఖరీఫన సీజన్‌లో వరి ధాన్యం కోతలు మొదలై 25 రోజులు గడుస్తున్నా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని, వెంటనే కొనుగోలు సెంటర్లు ప్రారంభించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం చేతికొచ్చి 25 రోజులు గడుస్తున్నా, కొనే దిక్కులేక తక్కువ ధరకు ప్రైవేట్‌గా రైస్ మిల్లర్లకు అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్వింటాకు 200 నుండి రూ.250 నష్టపోతున్నారని, ఎకరానికి 6 నుండి 8వేలు నష్టపోతున్నారని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక్క ధాన్యం కొనుగోల సెంటర్‌ను కూడా ప్రారంభించకపోవడం రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, అధికార యంత్రాంగానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే సెంటర్లను గుర్తించి రైసు మిల్లలతో అగ్రిమెంట్లు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు సెంటర్‌లో అన్నదాతలు నిలువు దోపిడికి గురికాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రైతాంగాన్ని ఐక్యం చేసి జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంఒల పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వర్ణ వెంకటరెడ్డి, గిట్ల ముకుంద రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యు.శ్రీనివాస్, డి.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార వర్గాలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

- భావి తరానికి గొప్ప నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- వ్యాపారస్తులు ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి గంగుల కమలాకర్




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** భావితరానికి గొప్ప నగరాన్ని అందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం వైశ్య భవన్‌లో పట్టణ వ్యాపార వర్తక సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి గంగుల కమలాకర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. కరీంనగర్‌లో జరుగుతున్న అభివృద్ధి నిరంతరం కొనసాగాలంటే మరోసారి కారు గుర్తుకే ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో వ్యాపార వర్గాలు స్వేచ్ఛతో వ్యాపారాలు నిర్వహించుకున్నారని అన్నారు. వ్యాపార వర్గాలకు అండగా నిలిచిందని, తెలంగాణ రాష్ట్రంలో చందాలు, దందాలు లేవని, 144 బందులు, కర్ఫ్యూలు, లాఠీచార్జ్ వంటి సమస్యలు లేవని అన్నారు. బీజేపీ మతతత్వ పార్టీ అని బీజేపీకి ఓటు వేస్తే మత ఘర్షణలు కొనసాగుతాయని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో సెక్యులర్ ప్రభుత్వం అధికారులకు రావాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, చిట్టిమల్ల శ్రీనివాస్, గౌరిశెట్టి మునిందర్, సుడా డైరెక్టర్ నేతికైవర్మ, కార్పొరేటర్లు వంగల శ్రీదేవి పవన్ కుమార్, చిదుర సురేష్, గౌరిశెట్టి మునిందర్, దేవి శెట్టి రమేష్, వంగల రమేష్, వంగల శ్రీధర్, పెద్ది రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# భారాస అభ్యర్థిని గెలిపిస్తే దళిత బంధు అమలు చేస్తామనడం ఎంత వరకు సమంజసం

ధర్మపురి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురిలో గురువారం బారాసా ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగిస్తూ రానున్న ఎన్నికల్లో బారాస అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలోని దళితులందరికీ దళితబంధు అమలు చేస్తామనడం ఎంత వరకు సమంజసం అని విమర్శించారు.ధర్మపురి నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి లక్ష్మణ్‌కుమార్ శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గత మూడేళ్ల క్రితం హుజురాబాద్ ఉప ఎన్నికల్లో నియోజకవర్గంలోని దళితులకు దళితబంధు అందించారని,సంక్షేమ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ ధర్మపురి నియోజకవర్గంలో ఎందుకు అమలు చేయలేదని,ఇప్పుడు గెలిపిస్తేనే దళితబంధు అమలు చేస్తామని ప్రకటించడాన్ని ఎవరు సమర్థించరని అన్నారు.పదేళ్ల క్రితం కెసిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి పుష్కరాల కోసం 500 కోట్లు కేటాయిస్తామని ప్రకటించి ఇప్పటి వరకు ఇవ్వలేదని,దళితబంధు పట్ల ఇచ్చిన హామీ సైతం ఎవరు నమ్మరని ఆరోపించారు.రోళ్లవాగు ఆధునీకరణ పనుల విషయంలో ఏళ్ల గడుస్తున్న ముందుకు వెళ్లడం లేదని విమర్శించారు.ధర్మపురిని అభివృద్ధి చేశామని బారాస నాయకులు చెప్పుకుంటున్నారని కనీసం బస్సు డిపో ఏర్పాటు చేయలేదని పక్కనే ఉన్న కోరుట్ల,మెట్‌పల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేశారని,ధర్మపురిని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సైతం ఏర్పాటు చేయలేదని,దేవస్థానం అభివృద్ధి విషయంలో కాంగ్రెస్‌పాలనలో అప్పటి మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులే తప్ప కొత్తగా అభివృద్ధి జరిగినా పనులేవి లేవని ఆరోపించారు.ఓ చిన్నస్థాయి ఉద్యోగైన మంత్రి పిఎ కోట్లాది రూపాయలతో భూములు కొనుగోలు చేశాడని,దానిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించామని చెప్పున్నప్పటికీ అది మోసపూరితమైన ప్రాజెక్టు అని ఆరోపించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,గడ్డం భాస్కర్‌రెడ్డి,చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జడ్పీటీసీ జన్మదిన వేడుకలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండల జడ్పీటీసీ, బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ జన్మదిన వేడుకలు శుక్రవారం రోజున మండల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుకల్లో భాగంగా కేకు కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ నాయకులు మాట్లాడుతూ రెండు సార్లు చిగురుమామిడి గ్రామ సర్పంచ్‌గా గెలుపొంది ప్రతి క్షణం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే వ్యక్తిగా, ప్రస్తుత చిగురుమామిడి జడ్పీటీసీగా సేవల్ని అందిస్తు, బహుజన రాజ్యాధికారంకై పోరాడే తెలంగాణ ఉద్యమ నాయకుడు గీకురు రవీందర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, నాయకులు చెల్పూరి విష్ణుమాచారి, చందబోయిన పర్శరాములు, ముసాపురి సంపత్, కందుకూరి శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, చెరుకు అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

# బీజేపీలో చేరిన టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు

- బండి సంజయ్ సమక్షంలో చేరికలు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు రొంటాల కేశవరెడ్డి బీజేపీలో చేరారు. ఆయనతోపాటు 50 మంది నాయకులు శుక్రవారం రేకుర్తిలోని సాయి మహాలక్ష్మీ గార్డెన్‌లో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అసెంబ్లీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ సమక్షంలో కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. మరోవైపు భాగ్యనగర్ 17వ డివిజన్‌కు చెందిన వందలాది మంది యువకులు శుక్రవారం ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పరశురాం, సురేష్, రాజేశం, సంపత్, లక్ష్మణ్, పోచయ్య, శేఖర్, శివరాం, అనిల్, అజయ్, సాయికృష్ణ, కార్తీక్, రాజు, చందు, రమేశ్, సాయికుమార్, భరత్ తదితరులు బీజేపీలో చేరిన వారిలో ఉన్నారు.

## ఐకేపీ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను

# ప్రారంభించిన అధికారులు

- కనీస మద్దతు ధర క్వింటాలు రూ: 2203, కామన్ గ్రేడ్ 2183



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో శుక్రవారం రోజున మూడు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఇందులో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలో, ఇందుర్తి, బొమ్మనపల్లి గ్రామాల్లో కేంద్రాలను తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపిడిఓ ఎం నర్సయ్య, వ్యవసాయ అధికారి రంజిత్ కుమార్, ఏపీఎం మట్టెల సంపత్, మండల సమాఖ్య అధ్యక్షురాలు కోల హరిణి, ఇందుర్తిలో వీఓ అధ్యక్షురాలు బందెల మల్లవ్వ, బొమ్మనపల్లిలో వీఓ అధ్యక్షురాలు అరుణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ధాన్యం ఆరబెట్టి, తాలులేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ క్వింటాలు రూ: 2203తో బాటు కామన్ గ్రేడ్లు రూ: 2183 పొందాలని రైతులకు సూచించారు. కేంద్రాల్లో రైతులకు ఏర్పడే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నిర్వహకులను తహశీల్దార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ సీసీలు వెంకటమల్లు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వీఓ అధ్యక్షురాలు పోలోజు చైతన్య, ఆయా గ్రామాల వీఓఏలు, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా సింగిల్‌విండో, డీసీఎంఎస్ ధాన్య కొనుగోలు కేంద్రాలు ఆయా గ్రామాల్లో ప్రారంభం కావాల్సి ఉన్నట్లు రైతులు చెబుతున్నారు.

# మీరే నా బలం... మీరే బలగం..

## మీకు నిజమైన ప్రజా సేవకున్ని నేనే... అభ్యర్థి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం దేశంలోనే సుపరిచతమైన ప్రాంతం ఈ ప్రాంతం అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించాలంటే.. సరైన నాయకత్వం కావాలి. కొట్లాడి నిధులు తీసుకురావాలి. మీ బిడ్డగా ఒక్కసారి ఆశీర్వదించండి.. నా వెంట మీరంత ఉంటే.. మీ అందరి కష్టసుఖాలలో నేను పాలు పంచుకుంటా.. అంటూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, ఆయన సతీమణి శాలినిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, ఇల్లందకుంట, కమలాపూర్ మండలంలోని మర్రిపల్లిగూడెం, మర్రిపెల్లి, వంగపల్లి గ్రామాలలో శుక్రవారం సుడిగాలిలా పర్యటించారు. గ్రామాలలో వరి కోతలు షురువయ్యాయి. జనం మాత్రం కుప్పలు తెప్పలుగా కదిలివస్తున్నారు. ప్రజాబలాన్ని చూస్తున్న అభ్యర్థులు ఉత్సాహంతో మాట్లాడుతున్నారు. మర్రిపల్లిగూడెం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో నాకు ఓటు వేసి గెలిపించండి. నియోజకవర్గాన్ని పాతిక సంవత్సరాలు అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తాను. నా వెంట మీరు నడవండి. మీ కష్టసుఖాలలో నేను పాలు పంచుకుంటాను అంటూ ప్రజలను ప్రాధేయ పడ్డాడు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలలో ఒక్కొక్కరిని నమ్మి పలు మార్లు ఓటువేసారు. ఒక్కసారి నన్ను నమ్మి నాకు ఓటు వేయండి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి సంక్షేమ పథకాన్ని కొట్లాడి తీసుకువచ్చి నియోజకవర్గంలో అమలు చేస్తాను అంటూ కౌశిక్‌రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ నియోజకవర్గంలో నాకున్న బలం మీరే.. నాకున్న బలగం మీరే... అంటూ విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో 95లక్షల రేషన్ కార్డులు కల్గిన కుటుంబాలకు ఎల్ఐసి భీమా కేసిఆర్ ధీమా పేరున కుటుంబంలో ఏ కారణం చేతనైన వ్యక్తి మరణిస్తే 5లక్షల భీమాను ప్రభుత్వం ఇస్తుందని ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కేసిఆర్ గడిచిన 10సంవత్సరాల కాలంలో ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టనటువంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి, మీ ఆశీస్సులు పొందాడని, మూడోవ సారి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టబోతున్నాడని, ఇలాంటి సమయంలో హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా ఉంటే నియోజకవర్గంలోని గ్రామాలు, ప్రగతిపథంలో అభివృద్ధి చెందుతాయని ఆయన గుర్తు చేసారు. ఇక్కడ ఏడు సార్లు గెలిపించిన వ్యక్తి నియోజకవర్గంలో ఏం సాధించాడో.. ఆలోచన చేయండి. ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి. మీకు నిజమైన ప్రజాసేవకునిగా మీ మన్నలను పొందుతా అంటూ కౌశిక్‌రెడ్డి ప్రజలకు అభివాదం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి చేయాలన్నదే తన ధ్యేయం అన్నారు. గృహాలక్ష్మి పథకం, బిసి లోన్ పెట్టుకున్నవారికి అందరికి అమలు చేస్తామని డిసెంబర్ 3 తర్వాత చెక్కులు పంపిణీ చేస్తామన్నారు. నాపై తప్పుడుగా బురద చల్లేవారు ఉన్నారు. నేను ఎక్కడ గొడవ పడను. నియోజకవర్గంలో నా ప్రజలకు అన్యాయం జరుగుతే అక్కడే యుద్దానికి సిద్దమైతానే తప్ప నేను అకారణంగా ఎక్కడ మాట జారను.. గొడవ పడను.. మీ కాలుకు ముళ్ళు దిగితే నా పంటితో నేను తీస్తాను అలాంటి వ్యక్తిని నేను అంటూ కౌశిక్‌రెడ్డి ఓటర్లను ప్రాధేయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పావని వెంకటేష్, ఎంపిపి తడకరాణి శ్రీకాంత్, జడ్‌పిటిసి లాండిగే లక్ష్మణ రావు, సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణరావు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిటిసిలు, గ్రామాశాఖల అధ్యక్షులు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీగా ఎండి. ఇమ్రాన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జిగా ఎన్ఎస్‌యుఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి. ఇమ్రాన్ ని నియమిస్తూ ఎన్ఎస్‌యుఐ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇంచార్జి ఎస్‌వై థామస్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇమ్రాన్ ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జిల్లా కమిటి ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. తన నియామకం పై ఎండి. ఇమ్రాన్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత నాకు అప్పగించినందుకు థామస్ కి, మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ కి, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ కి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్‌కి, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్ కి ధన్యవాదములు తెలుపుతూ వాళ్ళు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను హుజురాబాద్ నియోజకవర్గం లోని గడపగడపకి తీసుకువెళ్తానని, నా వంతు కృషి చేస్తానని, ఎలా అయినా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గంలో గెలుపొందేలా కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ ను గెలిపించాలని ముస్లింల ప్రార్థనలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ముస్లీం మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ గెలవాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించే నిజమైన నాయకుడు గెలవాలని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేస్తున్నామన్నారు. పేదల కష్టాలు చూసేవాడే నిజమైన నాయకుడని అతడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అని అన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ దర్గాలో చాదర్లు సమర్పించి ఆయన గెలుపుకు అల్లా ఆశీస్సులు ఉండాలని అల్లాను ప్రార్థించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సిఎం కావాలని ముస్లిం, మైనార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ పట్టణ ముస్లీం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి

జమ్మికుంట, ప్రభాత వార్త:

బిసిలకు రాజ్యాధికారం లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఓబిసి మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత అధికంగా అంటే 52 శాతం బిసిలు ఉన్నప్పటికి వివిధ రాజకీయ పార్టీలు బిఆర్ఎస్, కాంగ్రెస్ లు తగు న్యాయం చేయలేదని, బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ లో బిసి సిఎం అని ప్రకటన చేయగా బిసిల ఆత్మగౌరవ సభను నిర్వహిస్తూ 134 కులాల మద్ధతు కూడగట్టే విధంగా స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిసిల ఆత్మగౌర సభను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాంటి బహిరంగ సభకి మంగళవారం 7న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఈ సభకి కరీంనగర్ జిల్లా ఓబిసి మోర్చా నాయకులు, కార్యకర్తలు అందరూ తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

# హుజూరాబాద్ వార్త



## రాహుల్ గాంధీ సమక్షంలో.. కాంగ్రెస్ పార్టీలో చేరిన తుమ్మేటి సమ్మిరెడ్డి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి నాలుగు రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన విషయం విధితమే. కాగా రాహుల్ గాంధీ పర్యటనలో భాగంగా షాద్‌నగర్ కార్నర్ మీటింగ్‌లో సమ్మిరెడ్డి రాహుల్ గాంధీ సమక్షంలో కాం గ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం సమ్మిరెడ్డి హైద్రాబాద్‌లో పార్లమెంట్ సభ్యుడు, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్పి నేత బట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలువగా, పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమ్మిరెడ్డికి శాలువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. గత 5సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో సమ్మిరెడ్డి కొనసాగారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సీనియర్‌ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా అభ్యర్థికి టికెట్ ఖరారు చేయడం పట్ల కలత చెందిన సమ్మిరెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్‌లో పుట్టి పెరిగిన సమ్మిరెడ్డి 2004, 2014 అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టికెట్ కోసం ఢిల్లీలో ఏఐసిసి వద్ద శతవిధాలుగా ప్రయత్నించారు. స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి హాయంలో రెండు పర్యాయాలు జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ సొంతగూటికి చేరుకోవడంతో మనస్సుకు ప్రశాంతత చేకూరిందన్నారు. హుజురాబాద్ కాం గ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌బాబును అత్యంత భారీ మెజార్టీతో గెలిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని సమ్మిరెడ్డి పేర్కొన్నారు. కాం గ్రెస్‌లో చేరడానికి తనకు సహకరించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మల్లురవికి, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌కు, సీనియర్ నాయకులకు సమ్మిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కౌశిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

### - రజక, యాదవ, కురుమ కులస్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాయినేని తిరుపతి రావు ఆధ్వర్యంలో రజక సంఘంతో భీరన్న గుడి ఆవరణలో యాదవ సంఘం, కురుమ సంఘాలతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. రజక సంఘానికి మడేలయ్య నిర్మాణం కోసం ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు వచ్చినట్లయితే రజక కులస్థులకు అందే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా రజకులందరూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి కౌశిక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అదే విధంగా యాదవ, కురుమ సంఘాలతో వారికి ఎటువంటి సమస్యలు వచ్చిన ముందుండి పరిశీలిస్తానని, ప్రభుత్వం నుండి ఎటువంటి సబ్సిడీ రుణాలు వచ్చిన అందే విధంగా తోడ్పడుతానని ఈ సందర్భంగా తిరుపతి రావు తెలిపారు. యాదవ, కురుమ సంఘాల కులస్థులు కారు గుర్తుకు ఓటు వేసి కౌశిక్ రెడ్డిని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, మాజీ జడ్‌పిటిసి మారేపల్లి నవీన్ కుమార్, ఉప్పల్ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల రాజు, 6వ వార్డు మెంబర్ ఎర్రబెల్లి శ్రీధర్ రావు, మాజీ సర్పంచ్ ర్యాకం మొండయ్య, మొండెద్దుల రాజమౌళి రజకులు తదితరులు పాల్గొన్నారు.



# అనుభవాన్ని చూసి మరోసారి అవకాశం ఇవ్వండి

**- మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు**

గోదావరిఖని, ప్రభాతవార్త.



నలుగురు ముఖ్యమంత్రులతో కలిసి పని చేసిన అనుభవం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఏ విధంగా నిధులు తీసుకు రావాలో తెలుసునని, ఈ ప్రాంతంలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సిఎల్ వంటి సంస్థల నుంచి గతంలో నిధులు సేకరించి రామగుండంను అభివృద్ధి చేసిన అనుభవం తనకు ఉందని, తనకున్న అనుభవాన్ని చూసి మరోసారి అవకాశం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే, రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ ప్రజలను కోరారు. ఈ మేరకు 32, 43వ డివిజన్‌లలో ఎల్‌బి నగర్, తిరుమల్ నగర్‌లల ఎల్‌బి నగర్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమారపు సత్యనారాయణ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలను కలుసుకొని, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కోసం ఆరాట పడుతున్న తనకు, అవినీతి, రౌడీయిజం కోసం ఆరాట పడుతున్న వ్యక్తులకు మధ్య జరుగుతున్న పోరాటంలో ప్రజలకు తనకు సంపూర్ణ మద్దతు తెలపాలని కోరారు. తిరిగి తనను గెలిపించాక ఎల్‌బినగర్, తిరుమల్ నగర్‌లో ఉన్న అన్ని సమస్యలను పరిష్కరిస్తానని, తిరిగి 24గంటలు స్వచ్ఛమైన నీటిని అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, పుష్పలత, రజిత, చంద్రశేఖర్ గౌడ్, మింగాని అశోక్, సురేష్, స్వరాజ్, అశోక్, వీరలింగం, బిక్షపతి, సునీల్, సురేందర్, అరవింద్, కిషోర్, సతీష్, రాకేష్, వాసు, కృప, శ్యాంరాజ్, నిఖిల్, యశ్వంత్, ప్రకాష్, కార్తీక్, వరుణ్, సంపత్, రాజు తదితరులున్నారు.

# వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**- బిజెపి రామగుండం అభ్యర్థి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

వ్యాపారస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి అన్నారు. కల్యాణ్ నగర్, లక్ష్మీనగర్‌లలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి షాపుకు వెళ్లి వారిని కలుస్తూ బిజెపికి ఓటు వేసి ఒక్క అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కల్యాణ్ నగర్, లక్ష్మీనగర్‌లలో వ్యాపారస్తులు సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఒక్కసారి రామగుండం నియోజక వర్గం నుంచి మహిళా అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని, పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపిని గెలిపించాలని కోరారు. ఇప్పటి వరకు గెలిచిన నాయకులటు పట్టించు కోకపోవడం వల్ల ఎంతో మంది వ్యాపార, వర్తకులతోపాటు స్థానిక ప్రజలు సైతం అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొ న్నారు. అలాగే చిన్న చిన్న వర్షాలతో రోడ్లు జలమ యం అవుతూ ఉండటంతో స్థానిక ప్రజలు సైతం అత్యవసర సమయంలోనో, లేక కుటుంబ సభ్యులతో షాపింగ్‌కు వెళ్లాలంటే భయపడే పరిస్థితులు నెలకొంటున్నాయని విమర్శించారు. వ్యాపార సముదాయాలైన లక్ష్మీనగర్, కల్యాణ్ నగర్ ప్రాంతాలలో కనీసం రోడ్లు కూడా సరిగ్గా లేని పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. బిజెపికి ఓటు వేసి తనకు అవకాశం కల్పిస్తే వ్యాపారస్తుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



# నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత ప్రజల కోసం పని చేస్తా

**- రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నా చివరి శ్వాస వరకు రామగుండం ప్రాంత ప్రజల కోసం పని చేస్తానని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. 15వ డివిజన్ కార్పొరేటర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాదయాత్ర కార్యక్రమంలో రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పావుల వడ్డీకే రుణాలు ఇచ్చిన ఘనత ఉందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఏ ఒక్క సంక్షేమ పథకం పూర్తి స్థాయిలో అమలు చేయలేదని, పేద ప్రజలకు ఇవ్వలేదని, మళ్లీ ప్రజలను మోసం చేయడానికి, ఓట్ల కోసం మన వద్దకు వస్తున్నారని, వారికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. నో బీహారీ, నో బహారితో పోరాటం చేస్తున్నానని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ప్రతి పెళ్లయిన మహిళకు 2500 రూపాయలు ఇస్తామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, ప్రతి కుటుంబానికి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ షాపు ద్వారా తొమ్మిది రకాల వస్తువులు, 10లక్షల వరకు ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్యం, పిల్లలు చదువుకోవడానికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందిస్తామని, ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు. అంతకు ముందు భారీ బైక్ ర్యాలీగా వచ్చి రాజ్‌ఠాకూర్‌కు ఘన స్వాగతం పలికారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, శ్రీపాద రావు విగ్రహానికి ఈ సందర్భంగా ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, హరిహరణ్, సారయ్య నాయక్, జిల్లా నాయకులు దుర్గా ప్రసాద్, వీరారెడ్డి, యాదగిరి తిరుపతి, కేశవులు, చక్రపాణి, అవినాష్, సునీత, స్వర్ణలత, స్వరూప, కళావతి, రజియా బేగం, సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలున్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్‌పై నిషేదాజ్ఞల కొనసాగింపు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం, అనుమతి లేని డ్రోన్, డిజె సౌండ్స్ పై నిషేదాజ్ఞలను కొనసాగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగిందని, అదేవిధంగా చిన్న పిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేదాజ్ఞలను పొడగి స్తున్నట్లు, ఈ నిషేదాజ్ఞలు 01.11.2023 నుంచి 01.12. 2023 వరకు కొనసాగు తాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావాన్ని బట్టి ఈ కాల పరిమితి పొడగించే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని సిపి హెచ్చరించారు.



# పెద్దపల్లి వార్త



## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కుడిదల శివ ఆధ్వర్యంలో సింగరేణి ఎస్అండ్‌పిసి టీం సభ్యులు శుక్రవారం రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సింగరేణి ఎస్అండ్‌పిసి సభ్యులు కె.శ్రీనివాస్, ఎండి.గులాం రసూల్, ఎండి.అస్లాం, ఎ.నరేష్ కుమార్, ఎండి.మౌలానా, ఎండి.అక్బర్, ఎండి.అబ్దుల్ వహీద్, కె.రవి, బి.సదానందం తదితరులున్నారు.

## ఎమ్మెల్యే దాసరి నియంతృత్వ విధానాల వల్లే కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం

**- మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎమ్మెల్యే దాసరి నియంతృత్వ విధానాల వల్లే కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుందని కాంగ్రెస్ పెద్దపల్లి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం అందుగులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ ఉప సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు స్వప్న సాగర్, మాజీ సర్పంచ్ దొమ్మటి స్వప్న, మాజీ వార్డు సభ్యులు భూమ మాధవి, ముదిరాజ్ సంఘం నాయకులు భూమ మొగిలి, నాయకులు తలారి అంజయ్య, గుర్రపు ప్రశాంత్, రవితేజ, ప్రభాస్, పల్లపు గణేష్, అక్షయ్, విష్ణు, ప్రణయ్, వంశీ, లక్కీ, సతీష్, కిరణ్, కనకయ్య, రాజయ్య, మధునయ్య, శ్రీనివాస్, దేవమ్మ, గంగమ్మ, సత్తమ్మ, సోనియా, సరిత, వనిత, మల్లమ్మ, సహస్ర, రేణుక, భాగ్య, అనితతోపాటు పలువురు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని విజయ రమణా రావు నివాసంలో వారికి ఆయన పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీల ద్వారా రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని, మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 రూపాయల సహాయం, ఉచిత బస్సు ప్రయాణం, 500లకే గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు తదితరులున్నారు.

## తొలి రోజు ఒక నామినేషన్ స్వీకరణ

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధుమోహన్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తొలి రోజు ఒక నామినేషన్ స్వీకరించామని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి సిహెచ్.మధు మోహన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25 పెద్దపల్లి నియోజక వర్గ పరిధిలో మొదటి రోజు బిజెపి తరుపున కారపూరి నరేష్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారని, మొదటి రోజు ఒక నామినేషన్ మాత్రమే వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణను అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి

**- స్థానిక బిడ్డను గెలిపించుకుంటే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా**
**- బిఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్**

గంగాధర ప్రభాతవార్త:



తెలంగాణను అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీని గెలిపించండని చొప్పదండి శాసన సభ అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం ఇస్లాంపూర్, కొండయ్యపల్లి, వెంకటయ్యపల్లి గ్రామాల్లో శుక్రవారం బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరొకసారి మోసం చేసేందుకు కాంగ్రెస్, బిజేపి నాయకులు బయలుదేరారని అన్నారు. కాంగ్రెస్, బిజేపిలు తెలంగాణ అభివృద్దిని జీర్ణించు కోలేకపోతున్నాయని అన్నారు. కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్, బిజేపి పాలిత రాష్ట్రాల్లో కళ్యాణలక్ష్మి అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్, బిజేపి నాయకులు సమాధానం చెప్పాలని అన్నారు. తెలంగా ణాలో ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బిఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉందని, మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయలన్నారు. తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి పేదింటికి కెసిఆర్ బీమా పథకం కింద ఐదు లక్షల రూపాయలు బీమా ఇవ్వడం, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణి చేస్తామనడం ప్రతి పెదింటి మహిళలకు 400 రూపాయలకే గ్యాస్ సిలెండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించారని తెలిపారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నకు పంట పెట్టుబడి సాయాన్ని 16 వేల రూపాయలకు పెంచడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోరైతులను, మహిళలను అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కెసిఆర్ కార్యదక్షతను తెలియజేస్తుందని అన్నారు. ఆరోగ్య శ్రీ చికిత్స మొత్తాన్ని 15 లక్షల రూపాయలకు పెంచుతామని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హనుమాన్ దేవాలయం కొండగట్టులో రూపుదిద్దుకో బోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలి

**- ఆర్నకొండలో కార్డెన్ సెర్చ్**
**- సిఐ గోపతి రవీందర్**

చొప్పదండి ప్రభాతవార్త:



శాసనసభ ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలందరూ కలిసి కట్టుగా సహకరించాలని చొప్పదండి సిఐ గోపతి రవీందర్ సూచించారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో చొప్పదండి, రామడుగు, గంగాధర, ఎస్సైలు, సర్కిల్ సిబ్బంది బిఎస్ఎఫ్ కమాండోలతో కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల నియామ నిబంధనలను ప్రజలు పాటించాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమంగా మద్యం, డబ్బు, నిలువలు ఉంటే తనికీలు చేసి స్వాదీన పర్చుకుని కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా ఎన్నికలు జరిగేందుకు సంపూర్ణంగా సహకరించాలని కోరారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన సంఘటనలు ప్రజల దృష్టికి వస్తే తక్షణమే తమకు సమాచారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎస్సై ఉపేంద్రచారి, రామడుగు, గంగాధర ఎస్సైలు బిఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యార్థి

రామడుగు ప్రభాతవార్త:




మండలంలోని గోపాల్‌రావుపేట ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థిని వడ్లూరి వంశీక రాష్ట్రస్థాయి వాలీబాల్ అండర్ 14 పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఆకునూర్ గ్రామంలో జరిగిన ఎస్జిఎఫ్ అండర్ 14 విభాగంలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికై నందున పాఠశాలలో ఏర్పాటు చేసిన అబినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్యఅథితిగా హజరై విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి వంగడాలను పరిశీలించిన శాస్త్రవేత్త బృందం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని రుక్మాపూర్ గ్రామంలో ఏరువాక కేంద్రం ఆద్వర్యంలో శాస్త్రవేత్తల బృందం వరి వంగడాలను పరిశీలించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన లంక దీలిప్ రైతు పొలంలో సాగు చేస్తున్న వరి వంగడాలను పరిశీలించారు. అదిక దిగుబడినిచ్చే నూతన వరి వంగడాలను రైతులు ప్రోత్సహించాలని శాస్త్రవేత్తలు సూచించారు. ఈ క్షేత్ర సందర్శనలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ సీనియర్ సైంటిస్టు డా. సతీష్‌చంద్ర, ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన స్థానం పోలాసా సీనియర్ సైంటిస్టు డా. శ్రీనివాస్, డా. గొన్య నాయక్, డా. శ్రీదర్ సిద్ధి, ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డా. కే. మధుమోహన్‌రెడ్డి, శాస్త్రవేత్త డా. ఎం. రాజేంద్రప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోపలువురి చేరిక


చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిదిలోని మంగళపల్లి, సాంబయ్యపల్లి గ్రామాల నుండి పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం వారికి కాంగ్రెస్ ఖండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. మంగళపల్లి ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేష్, నాయకులు పెద్దెల్లి రాజు,పెద్దెల్లి రాజనర్సయ్య, వన్నారం మల్లయ్య, గాండ్ల లచ్చన్న, పెద్దెల్లి నర్సయ్య పార్టీలో చేరగా సాంబయ్యపల్లి గ్రామం నుండి మాజీ వార్డు సభ్యులు మాచర్ల జగన్‌మోహన్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, ఒరుగల రమేష్, మన్మోహన్ రెడ్డి, లింగంపల్లి మల్లయ్య, పెరక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ సభ్యుల నియామకం

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని చిప్పకుర్తి గ్రామానికి చెందిన బుర్ర శ్రీనివాస్‌గౌడ్‌ను యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా దత్తోజిపేట గ్రామానికి చెందిన పల్లె రాంరెడ్డిని యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గ అద్యక్షులు ముత్యం శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బుర్ర శ్రీనివాస్ గౌడ్ పల్లె రాంరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యంను బారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు అహర్నిశలు కృషి చేస్తామన్నారు.



# చొప్పదండి వార్త



## ఆర్నకొండలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని ఆర్నకొండలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతుల సమక్షంలో రైతు సంఘాల అద్యక్షుల సమక్షంలో ఈ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు వీటిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అద్యక్షులు, సిఐఏ చీకటి కుమారస్వామి, నాయకులు సత్యారెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, గంటల విద్యాసాగర్ రెడ్డి, కుక్కల మల్లయ్య, హమాలి సంఘం అద్యక్షులు అమరగొండ గంగయ్య, మురళి, గంగాధర రవి, రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చొప్పదండి ఆద్వర్యంలో ఎఎమ్‌సిలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారి పద్మవతి ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ రైతులందరూ అరుగాలం కష్టపడి పండించిన వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొంది రైతులు లబ్ది పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎమ్‌సి కార్యదర్శి మల్లేశం, సూపర్‌వైజర్ శ్రావణ్‌కుమార్, జిల్లా రైస్‌మిల్ సంఘం అద్యక్షులు నర్సింగరావు, సింగిల్ విండో ముఖ్య నిర్వాహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డి, మిల్లర్లు మల్లికార్జున్, శ్రీనివాస్, సత్యనారాయణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతల ఇంటింటికి ప్రచారం

రామడుగు ప్రభాతవార్త:



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ను మరోసారి గెలిపించానలి కోరుతూ ఎమ్మెల్యే సతీమణి సుంకే దీవేన పార్టీ నాయకులు కలిసి రామడుగు, గుండి, వెంకట్రావుపల్లి, లక్ష్మీపూర్, మోతే, కోరుటపల్లి, గోలిరామయ్యపల్లి, గోపాల్‌రావుపేట గ్రామాల్లో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ మరోసారి సుంకె రవిశంకర్‌ను బారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, సర్పంచ్ పంజాల ప్రమీల, జగన్‌మోహన్ గౌడ్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి, సింగిల్ విండో చైర్మెన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి మర్కొండ కిష్టారెడ్డి, కలిగేటి లక్ష్మణ్, చాడ శేఖర్ రెడ్డి, ఎంపిటిసి సభ్యులు మడ్డి శ్యాంసుందర్, రాగం లచ్చయ్య, ఆరెపల్లి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కెటిఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపించాలి

## బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నారాయణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు ఆవుదూత మహేందర్ ఆధ్వర్యంలో యువజన నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జక్కుల నాగరాజు, మెంగని మనోహర్‌లు హాజరై యువ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెటిఆర్‌కు యువత అండగా ఉండి లక్ష మెజారిటీతో గెలిపించాలని అన్నారు. 6వ తేదీన ఎల్లారెడ్డిపేట లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండలం నుంచి యువకులు భారీగా తరలి రావాలని అన్నారు. మంత్రి కెటిఆర్ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో కనివిని ఎరగని రీతిలో సభను విజయవంతం చేయాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నేరెళ్ల అనిల్, మండల సీనియర్ యూత్ నాయకులు కోడూరు భాస్కర్, అబ్బిడి అనిల్ కుమార్, కొత్త సంతోష్, బోలవేణి ఎల్లం యాదవ్, బండి జగన్, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు, యువకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి, రామచంద్రపూర్ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు సారంపల్లి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్, గ్రామ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు, ఇతర నేతలు ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం లేకపోవడం వల్లనే కాంగ్రెస్ గూటికి చేరినట్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేయాలని, పార్టీలో చేరిన వారికిసూచించారు. చేతి గుర్తుకు ఓటు వేసేలా పార్టీ ఆరో గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, భరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# గ్రామాల్లో రోజు రోజుకు కెటిఆర్‌కు పెరుగుతున్న మద్దతు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామ గౌడ సంఘం, యాదవ సంఘం కులస్తులు మంత్రి కెటిఆర్‌కు సంపూర్ణ మద్దతు తెలిపి, కారు గుర్తుకు ఓటు వేస్తామని మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంఒల బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కెటిఆర్‌కు మద్దతు తెలిపిన గౌడ, యాదవ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో 900 పైచిలుకు ఓట్లు ఉన్నాయని, దాదాపు 90శాతం ఓట్లు కెటిఆర్‌కు పడేలా చొరవ తీసుకోవాలని గ్రామస్తులతో చిక్కాల పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యఒఉలు రాజన్న, ఎంపిపి పడగల మానస, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్, బండి జగన్, చీమల ప్రశాంత్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చందుర్తిలో చల్మెడ కూతురు ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీనర్సింహ రావు కూతురు నిహారిక ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ప్రతి ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కెసిఆర్ పేద ప్రజల అభ్యున్నతికి గడిచిన కాలంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో వెలుగులు నింపారని, రాబోయే కాలంలో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ కొత్త మేనిఫెస్టో సరికొత్త పథకాలు మీ ముందు ఉన్నాయని, మూడవసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని, మన వేములవాడ నియోజక వర్గంలో చల్మెడ లక్ష్మి నర్సింహ రావును భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస రావు, గంగాధర్, బత్తుల కమలాకర్ తదితరులున్నారు.

# నాంపల్లిలో బిఆర్ఎస్, బిజెపిలకు షాక్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి గ్రామానికి చెందిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నుంచి 200 మంది వేములవాడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు ఆది శ్రీనివాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సింగల్ విండో డైరెక్టర్లు కాశ శ్రీనివాస్, జాడల రవితోపాటు, బిజెపి, బిఆర్ఎస్‌లకు చెందిన నాయకులు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్‌ను గెలిపించుకుంటామని అన్నారు. ఒక బిసి బిడ్డగా బహుజన నాయకుడుగా 30 సంవత్సరాల నుంచి ప్రజా సేవలో ఉన్నారని చెప్పారు. గత పది సంవత్సరాలుగా నాంపల్లికి జరిగిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. మన ఇంట్లో ఒక కుటుంబ సభ్యుని వలే ఆది శ్రీనివాస్‌ను గెలిపించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక బిసి బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని, ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. నియోజక వర్గ సమస్యలు తెలిసిన వాడిగా మీ ముందు ఉన్నానని అన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వేములవాడ వార్త

# బండపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఇసాక్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం బండపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పల్లపు ఇసాక్‌ను నియమిస్తూ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనాథ్, వేములవాడ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డు) శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిసిసి అధ్యక్షులు, నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతకు నిరసనగా పెద్ద ఎత్తున యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామమని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కి అధికంగా ఓట్లు వేసి బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెంట శ్రీకాంత్, చందుర్తి మండల కార్యదర్శి గొట్టె నవీన్, పల్లపు బాలు, పల్లపు రాజేశం, పల్లపు ఎల్లయ్య, పల్లపు రాకేష్, పల్లపు ఆనంద్, మంజుల రెడ్డి, పల్లపు అభి, రాజేశం, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులు నడవకపోవడంతో సామాన్యులకు ఇబ్బందులు

చందుర్తి, ప్రభాతవార్త.



కోరుట్ల పట్టణంలో శుక్రవారం ముఖ్యమంత్రి బహిరంగ సభకు వేములవాడ, కోరుట్ల డిపో బస్సులు తరలించడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాక్షేత్రంలో ఉన్న ముఖ్యమంత్రి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంతోపాటు సామాన్యులను ఇబ్బందులకు గురి చేయడం ఎంత వరకు సమంజసమని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు. బస్సులు రద్దు చేయడంతో పసి పిల్లలు, చంటి పిల్లల తల్లులు, వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఆర్టీసీ యంత్రాంగం అధికార పార్టీకి తలొగ్గకుండా సామాన్యులకు సేవలు అందించాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కమిటీ కార్యదర్శి నియామకం

ముత్తారం, (ప్రభాతవార్త).



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన మంథని సారమ్మను కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై గ్రామంలో ప్రచారం చేశారు. నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, నాయకులు తన్నీరు రాజేశం, అల్లం జగన్, బగ్గని శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ముత్తారం, (ప్రభాతవార్త).



ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఆరు గ్యారెంటీ పథకాలపై శుక్రవారం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలపై ప్రజలకు వివరిస్తూ, మంథని కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును ఈ సారి మరింత మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జక్కుల సాయి గౌడ్, నాయకులు బగ్గని శ్రీనివాస్, పందుల రాజ్‌కుమార్, గుడిపెనుక ప్రసాద్ తదితరులున్నారు.

# నవంబర్ 17లోపు పదవ తరగతి వార్షిక పరీక్షల ఫీజు చెల్లించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త).

నవంబర్ 17 లోపు పదో తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఆలస్య రుసుం లేకుండా పరీక్షా ఫీజు సంబంధిత ప్రధానోపాధ్యాయులకు చెల్లించాలని జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 రూపాయల ఆలస్య రుసుము నవంబర్ 18 నుంచి డిసెంబర్ 1 వరకు, 200 రూపాయల ఆలస్య రుసుము డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 11 వరకు, 500 రూపాయయల ఆలస్య రుసుము డిసెంబర్ 12 నుంచి డిసెంబర్ 20 వరకు పరీక్షా ఫీజు చెల్లించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయం 20వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల్లో 24వేల రూపాయలు ఉన్న వారు తహశీల్దార్ నుంచి ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే ఫరీక్ష ఫీజు 125 రూపాయలు మినహాయిస్తారని పేర్కొన్నారు.

# తొలి రోజు 2 నామినేషన్ల స్వీకరణ

### - రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ

గోదావరిఖని, (ప్రభాతవార్త).

రామగుండం అసెంబ్లీ నియోజక వర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో తొలి రోజు రెండు నామినేషన్లు స్వీకరించినట్లు రామగుండం రిటర్నింగ్ అధికారి జె.అరుణశ్రీ శుక్రవారం తెలిపారు. 23-రామగుండం అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున తమ్మెర మన్మోహన్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ తరుపున పెరుమాండ్ల వేదభూషణ్‌లు నామినేషన్ దాఖలు చేశారని ఆమె తెలిపారు.






# కెసిఆర్ నగర్‌లో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

తంగళ్ళపల్లి, (ప్రభాతవార్త).



తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పవర్ లూమ్ కార్పొరేషన్ అధ్యక్షులు గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వెంగల శ్రీనివాస్, వీరబత్తిని కమలాకర్, యువజన విభాగం నాయకులు కట్ట రవి కుమార్, తాటిపాముల లక్ష్మణ్, కొక్కుల మహేష్ తదితరులున్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలతో భారీ కవాతు

వేములవాడ, (ప్రభాతవార్త).



వేములవాడ రూరల్ మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు కలిగిన నూకల మర్రి, వట్టెంల, ఫాజుల్ నగర్, ఎదురుగట్ల, మర్రిపల్లి, లింగంపల్లి గ్రామాలలోని ప్రధాన రహదారుల గుండా కేంద్ర సాయుధ బలగాలతో శుక్రవారం జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య ఆధ్వర్యంలో భారీ కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి, రూరల్ సిఐ కృష్ణ కుమార్, ఎస్ఐ మారుతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతంపల్లెలోని 50 మంది బిఆర్ఎస్‌లో చేరికలు

ముత్తారం, (ప్రభాతవార్త).



ముత్తారం మండలం సీతంపల్లె గ్రామంలోని కాంగ్రెస్‌కు చెందిన 50 మంది నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాల్లు బిఆర్ఎస్‌లో చేరారు. మంథనిలోని జడ్పి చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ రాజగృహ వద్ద పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గత వారం రోజుల క్రితం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రావుల కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా మళ్లీ బిఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయనకు జడ్పి చైర్మన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, నాయకులు కన్నూరి ఓదెలు, మల్లేష్, లింగం చిన్నమల్లయ్య తదితరులున్నారు.

ధర్మపురి వార్త

# మంథని అసెంబ్లీకి తొలిరోజు జీరో నామినేషన్లు

మంథని - (ప్రభాతవార్త)

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల తొలిరోజు శుక్రవారం ఏలాంటి నామినేషన్లు దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ తెలిపారు. తొలిరోజు ఎన్నికల నామినేషన్ రోజున ఏర్పాట్లను పరిశీలించటానికి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అడిషనల్ కలెక్టర్ శ్యామలాల్ సందర్శించారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏసిపి స్థాయి అధికారితో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మంథని నియోజకవర్గంలో ఎగిరేది గులాబి జెండా

మంథని - (ప్రభాతవార్త)



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో ఎగిరేది గులాబిజెండానేని ప్రజలు అభివృద్ధి చేసేవారికే పట్టం కడుతారని మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించుకోవాలని రిటైర్డు సింగరేణి అధికారి కొమ్మిడి భూంరెడ్డి,ఎంపిపి చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. అభివృద్ధి అంటే తెలియని మంతని నియోజకవర్గానికి నాలుగేళ్లలో అభివృద్ధి చేసి చూపించిన ఘనత పుట్ట మధుకు దక్కుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పథకాలు దేశంలోఎక్కడా లేవని ఇతర రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో మంథనిలో గులాబి జెండాను ఎగురవేయటం ఖాయమని కెసిఆర్ మ్యానిఫెస్టో, పుట్ట మధు స్వంత మ్యానిఫెస్టోను ప్రజలు ఆదరిస్తారన్నారు. ఈ సమావేశంలో యాదవ మహాసభ రాష్ట్ర నాయకుడు బక్కయ్య, కొలిపాక సత్తయ్య, గట్టు శివకుమార్, దొడ్డ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ నగర్‌లో బిఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

తంగళ్ళపల్లి, (ప్రభాతవార్త).






తంగళ్ళపల్లి మండలం మండేపల్లి కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయంలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పవర్ లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు ప్రవీణ్ మాట్లాడుతూ కారు గుర్తుపై ఓటు వేసి మంత్రి కెటిఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ప్రజలు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పవర్ లూమ్ కార్పొరేషన్ అధ్యక్షులు గూడూరి ప్రవీణ్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, వెంగల శ్రీనివాస్, వీరబత్తిని కమలాకర్, యువజన విభాగం నాయకులు కట్ట రవి కుమార్, తాటిపాముల లక్ష్మణ్, కొక్కుల మహేష్ తదితరులున్నారు.

# అసెంబ్లీ ఎన్నికల రాజకీయాల్లో కాపు కులాన్ని లాగద్దు

### కాపు సంఘం ఏ పార్టీకి మద్దతు ఇవ్వటం లేదు
### మంథని మండల కాపు సంఘం నాయకులు



మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో కాపు కుల సంఘం ఒక పార్టీకి మద్దతు పలికినట్లుగా కొంతమంది కాపు సంఘం పేరుతో సమావేశాలు పెట్టడం సమంజసం కాదని కాపుకుల సంఘం ఏ ఒక్క పార్టీకి మద్దతు పలకటం లేదని కాపుకులానికి రాజకీయం అంటగట్టవద్దని మంథని మండల కాపుకుల సంఘం నాయకులు అయిలి శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, అయిలి ప్రసాద్, కూర కోటేష్ పేర్కొన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాపు కుల నాయకుని ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కాపుకులస్థులందరు అతనిని గెలిపించాలనటం శోచనీయమన్నారు. మహాముత్తారం మండలంలో రామస్వామి అనే వ్యక్తి మున్నూరు కాపు సంఘం నాయకునిగా చెప్పుకుంటూ సమావేశాలు నిర్వహించటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఎక్కడ మున్నూరు కాపు సంఘం సమావేశాలు పెట్టారని ఎక్కడ కమిటీలు ఉన్నాయని వారు ప్రశ్నించారు. మున్నూరు కాపులు ఎంతోమంది పేదరికంలో మగ్గుతున్నారని ఏనాడు మున్నూరు కాపు నాయకులు వారిని ఆదుకున్నారా అని వారు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తరువాత మున్నూరు కాపు సంఘం సమావేశాలు ఏర్పాటు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఒక నాయకుని గెలుపు కోసం మున్నూరు కులాన్ని తాకట్టు పెట్టటాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల అనంతరం మున్నూరు కాపు సంఘాన్ని బలోపేతం చేసేవిధంగా అందరం కలసి కట్టుగా కార్పోరేషన్ కోసం ఉద్యమిద్దామన్నారు. మున్నూరు కాపు సంఘం పేరుతో ప్రకటనలు చేయటం సరికాదని అందరిని కలుపుకుని ఎన్నికల అనంతరం ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో పెంటరి రాజు, ఆకుల శ్రీనివాస్, ఇసంపెల్లి శ్రీనివాస్, ఆగే రమేష్, కూర శంకర్, పార్వతి కిరణ్, పెరుగు తతే, కౌటం రమేష్, సీమంతుల ఓదెలు, కుడుదుల కోటేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలు

### మంథని పట్టణంలో ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి మధు



మంథని - ప్రభాతవార్త

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వస్తనే పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు అవుతాయని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని పోచమ్మవాడ, మహాలక్ష్మి దేవాలయం, విశ్వబ్రాహ్మణవీధి, అంబేడ్కర్ నగర్, ముత్యాలమ్మవాడ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారాన్ని మున్సిపల్‌చైర్మన్ పుట్ట శైలజతో కలసి నిర్వహించారు కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని ప్రజలను అమాయకులుగా భావించిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ మళ్లీ మోసం చేస్తునే ఉంటారని ఎన్నికల సమయంలో మనం ఆలోచన చేయకపోతే పెద్ద ప్రమాదం పొంచి ఉందని ఆయన అన్నారు. మంథనికి 55 ఏండ్లుగా కాంగ్రెస్ పాలకులు ఏం చేశారో చెప్పాలన్నారు. మన ఓట్లతో గెలిచిన వారు మన ప్రాంతానికి చేసింది ఏమిలేదన్నారు. మంథనిలో ఎక్కువగా ఉన్న బిసిలు కాపులపైన కాంగ్రెస్ నాయకులు కక్షసాధింపు చర్యలు చేస్తున్నారని తననుఎమ్మెల్యేగా గెలిపించిన 2014లో తాను చేసిన అభివృద్ధి ప్రజల ముందు ఉందన్నారు. పోచమ్మవాడ ప్రజలు తనకు ఎంతో తొడ్పాటును అందించారని వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. తనపైన తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలకు దూరం చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లోకి వాడల్లో రాకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులను కొనుగోలు చేస్తూ ప్రజలను తప్పుద్రోవ పట్టిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల ఆరుగ్యారెంటీ పథకాలను ప్రజలు నమ్మవద్దన్నారు. 9 సంవత్సరాల్లో కెసిఆర్ ప్రభుత్వం మంథనిని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిందన్నారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత పేదవారి ఇంటి నిర్మాణాలకు, వారి బిడ్డల పెండ్లిలకు ముందుండి చూసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండల పార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, బత్తుల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణి తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు



మంథని రూరల్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ పేదవర్గాలకు అందుబాటులో ఆర్థిక వనరులు ఉండేవిధంగా ఆరు గ్యారెంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పిన గ్యారెంటీ కార్డులతో శుక్రవారం మండలంలోని సిరిపురం, బెస్తెపల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదవారికి అందుబాటులో అన్ని సంక్షేమ పథకాలు ఉంటాయని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని 9సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసింది ఏమిలేదని వారు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వార ప్రతి మహిళకు రూ. 2,500, రైతుభరోసా ద్వార ప్రతిరైతుకు ఏడాదికి రూ.1,500, కౌలు రైతుకు రూ. 1,200,వరి పంటకు బోనస్‌గా రూ.500 చెల్లిస్తుందన్నారు. గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇంటి పథకం కింద ఇంటిస్థలంతో పాటు నిర్మాణానికి రూ. 5లక్షలు అందిస్తుందని యువవికాసం పథకం కింద ప్రతి విద్యార్థికి రూ. 5లక్షల విద్యా భరోసా కార్డును అందిస్తుందన్నారు. చేయూత పథకం కింద పెన్షన్ రూ. 4వేలు అందిస్తుందని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే విధంగా ఆదరించాలని మంథని కాంగ్రెస్ అభ్యర్థి శ్రీదర్‌బాబును అధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు అయిలి ప్రసాద్, స్వరూప్, జనగామ నర్సింగరావు, బానయ్య, మంథని సత్యం,నాయకులు పర్వతాలు యాదవ్, వేలు ఎలఊదరి మంతని శ్రీనివాస్; ఆరెల్లి కిరణ్‌గౌడ్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం నిలువలపైన రవాణాపైన నిఘాతీవ్రతరం



మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మాడల్ కోడ్ ఆఫ్ కండక్టు అమలు జరుగుతుందని మంథని ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కమాన్‌పూర్, రామగిరి, ముత్తారం, మంథని మండలాల్లో ఎక్కడైన అక్రమంగా మద్యం నిల్వలు ఉన్నా అక్రమ రవాణ జరిగినా తమకు సమాచారం ఇవ్వాలని మంథని ఎక్సైజ్ సిఐ గురువయ్య తెలిపారు. అక్రమ మద్యం సమచారం కోసం టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని అదేవిధంగా మద్యం వివరాలు తెలుసుకోవటానికి వారిట్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. మద్యం బాటిళ్ల లేబుళ్ల ద్వార క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి మద్యం వివరాలు తెలుసుకోవచ్చునని ఆయన తెలిపారు. డివిజన్‌లోని గ్రామాల్లో అక్రమంగా మద్యం బాటిళ్ల నిల్వలను అమ్మకాలను అదేవిధంగా కల్తీ మద్యం, గంజాయి అమ్మకాలు గురించి తమకు సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా ఎక్సైజ్ అధికారి మహిపాల్‌రెడ్డి 8712658814, మంథని సిఐ గురువయ్య సెల్ నంబర్8712658820, ఎస్సై సాయిరాం సెల్‌నంబర్ 8119536636 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా రాష్ట్రస్థాయిలో సమాచారం ఇవ్వాలంటే 1800-425-2523కి ఫోన్‌చేయాలన్నారు.

# మంథని వార్త

## ఆధ్యాత్మిక చింతనతోనే సమాజం బాగుంటుంది

### - బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రబాతవార్త



ఆద్యాత్మిక చింతనతోనే సమాజం బాగుంటుందని మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని శివకిరణ్‌గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న వేద విద్వాన్ 23వ మహాసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేదాలకు పుట్టినిల్లుగా పేరుగాంచిన మంథనిలో వేద పాఠశాల లేకపోవటంపైన ఆలోచన చేయాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని కులాలు, మతాలు సమానమని చాటుతూ ఆద్యాత్మికతకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. మంథని ప్రాంతంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. మంథనిలో ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందటానికి గట్టు నారాయణ గురూజీ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ,వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పలు గ్రామాల నాయకులు

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు పార్టీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజగృహాలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టుతున్న అభివృద్ధి పథకాలను చూసి వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్ చేరుతున్నారని అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మంథని, ముత్తారం, కాళేశ్వరం, మల్హార్, కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం మండలాలకు చెందిన వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అవగాహన

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట్ గ్రామంలో మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ సైన్స్సె కళాశాలకు చెందిన విద్యార్థులకు శుక్రవారం నేల శాస్త్రవేత్త పిల్లి కిరణ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. విద్యార్థులకు కృషి అనుభవ కార్యక్రమం ద్వార అవగాహన కల్పించారు. రైతులు ఏకాలంలో ఏపంట వేస్తారో దానిని పండించే విధానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల వ్యవసాయ అధికారి ప్రమోద్,ఉపసర్పంచ్ లింగాల కుమార్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**- రిటర్నింగ్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**మంథని - ప్రభాతవార్త:** సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగేవిధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శు క్రవారం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రిటిరి ్నంగ్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ ్ప డెస్కు, ్రపీ సర్టిఫికేషన్ డెస్కు, నామినేషన్ ఫారం మంజూరు డెస్కు, కంప్యూటర్ డెస్కును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భ ంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా అందరు కృషిచేయాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100మీటర్ల పరిధిలో ఏలాంటి ర్యాలీలు అనుమతించరాదనని అదేవిధంగా రిటర్నింగ్ కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలన్నారు. అంతకుముందు మంథని రిటర్నింగ్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ సందర్శించి




నామినేషన్ స్వీకరణ సమయంలో పాటించాల్సి న జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలుచేశారు. మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్, ఆర్డీవో కార్యాలయం ఏవో తూము రవిందర్ పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

**- పెద్దపల్లి నియోజక వర్గానికి ఎన్నికల వ్యవయ పరిశీలకులుగా ఆశీష్ యాదవ్**

**- మంథని, రామగుండంలకు ఎన్నికల వ్యయ పరిశీలకులుగా సునీల్ శ్రీ వాత్సవ్**

**- కలెక్టర్, ఎన్నికల అధికారితో భేటీ అయిన ఎన్నికల వ్యయ పరిశీలకులు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని మూడు నియోజక వర్గాలకు ఎన్నికల కమిషన్ కేటాయించిన ఎన్నికల పరిశీలకులు జిల్లాకు చేరుకున్నారు. భారత ఎన్నికల కమీషన్ పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గానికి ఆశిష్ యాదవ్, ఐఆర్ఎస్‌ను, మంథని, రామగుండం అసెంబ్లీ నియోజక వర్గాలకు సంయుక్తంగా సునీల్ శ్రీవాత్సవ్ ఐఆర్ఎస్‌లను ఎన్నికల పరిశీకులుగా నియమించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఛాంబర్‌లో ఎన్నికల వ్యయ పరిశీలకులతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. జిల్లాలో ఎన్నికల ఖర్చుల నమోదు కోసం ఏర్పాటు చేసిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు వీడియో సర్వేలెన్స్ బృందాలు, వీడియో వ్యూయింగ్ బృందాలు వాటి పని తీరు తదితర అంశాలను కలెక్టర్, ఎన్నికల పరిశీలకులకు వివరించారు. అనంతరం సమీకృత జిల్లా ఫిర్యాదు పర్యవేక్షణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను కంట్రోల్ రూం



ద్వారా క్షేత్ర స్థాయి సిబ్బందికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ పరిష్కరిస్తున్నామని కలెక్టర్ ఎన్నికల వ్యయ పరిశీలకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ శ్రీమాల, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఎడి శ్రీనివాస్, జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేర,అజ్ మహమూద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జి నరహరి, ఈడిఎం కవిత, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రశాంత వాతవరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అందరు సహరించాలి

**- సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణ**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్**

**సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 03, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలకు స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతవరణంలో పారదర్శకంగా నిర్వహించనున్నామని ఇందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కోరారు. శుక్రవారం ఎన్నికల సంఘం ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ జారీతో వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గ కేంద్రాలలో నామినేషన్‌ల స్వీకరణ ప్రారంభమైన నేపథ్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యానాయక్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథంలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3న నామినేషన్‌ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఈ నెల 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తామని, 13న నామినేషన్ల పరిశీలన, 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారని తెలిపారు. 15 రోజుల పాటు అభ్యర్థుల ప్రచారాల తరువాత 30న పోలింగ్ నిర్వహిస్తారని తెలిపారు. డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపును చేపట్టి లెక్కింపు పూర్తి కాగానే గెలిచిన అభ్యర్థులను ప్రకటించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల స్వీకరణ కోసం సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ కేంద్రాల్లో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో నామినేషన్ పెసిలిటేషన్ సెంటర్‌ను, నామినేషన్ పత్రాలు అందించే కౌంటర్లను, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్లను, కంట్రోల్ రూంలను, హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ చూసేందుకు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించాల్సి ఉంటుందన్నారు. సువిద పోర్టల్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నప్పటికి అప్లికేషన్ సక్సెస్ అయిన తరువాత వచ్చే పత్రాలపై అభ్యర్థి స్వయంగా సంతకం చేసి కాపీలను రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరోజు ముందే అభ్యర్థి తన పేరున ఎన్నికల ఖర్చు కోసం కొత్తగా బ్యాంకు ఖాతాను ప్రారంభించి ఖాతాకు సంబంధించిన వివరాలను ఆర్ఓ



కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒక ప్రతిపాదకుడిని, ఇండిపెండెంట్లు, రిజిస్టర్ పార్టీలకు చెందిన అభ్యర్థులు పదిమంది ప్రతిపాదకుల సంతకాలను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రతిపాదకులందరు సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటర్లయి ఉండాలన్నారు. ప్రతిపాదకులు నిరక్షరాస్యులైన పక్షంలో ఆర్ఓ సమక్షంలోనే వేలిముద్ర వేయాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జనరల్ అభ్యర్థులు 10 వేలు, ఎస్సీ అభ్యర్థులు ఐదు వేలరూపాయలను డిపాజిట్ చెల్లించాలన్నారు. ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ల దాఖలు సమయంలో రిటర్నింగ్ ఆఫీసర్ వద్దకు అభ్యర్థి వెంట నలుగురికి అనుమతి, నామినేషన్ పత్రాలతో పాటు ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసులు, విద్యా అర్హత వివరాలు అందించాలని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రాలలోకి 3 వాహనాలు, అభ్యర్థితో సహ ఐదుగురికి అనుమతి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధిలోపు ఒక్కో అభ్యర్థికి సంబందించిన వాహనాలకు అనుతిస్తారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి మద్యం,నగదు ప్రలోభపరిచే వస్తువులు సరఫరా కాకుండ సరిహద్దుల్లో 7 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. చెక్‌పోస్టు వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ఈ నెల 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా సిరిసిల్ల, వేములవాడ నామినేషన్ల కేంద్రాల వద్ద 100 మంది సిబ్బందితో భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా రెండు బిఎస్ఎఫ్ కంపెనీలు, త్వరలో మరో కంపెనీల బలగాలు రావడం జరుగుతుందన్నారు.

## తనిఖీలోల జప్తు చేసిన కోటి 2లక్షల 26వేల 860 రూపాయల్లో కోటి ఒక లక్షా 66వేల 860 రూపాయలు విడుదల



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తనిఖీలలో ఇప్పటి వరకు జప్తు చేసిన కోటి 2లక్షల 26వేల 860 రూపాయల్లో, కోటి ఒక లక్షా 66వేల 860 రూపాయలు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ముజమ్మిల్ కాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 2లక్షల 26వేల 860 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స కమిటీ కోటి ఒక లక్ష 66వేల 860 రూపాయల నగదును విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన తనిఖీలలో 35లక్షల 54వేల 664 రూపాయల విలువ గల ఆర్టికల్స్ జప్తు చేశామని, వీటిలో ఆధారాలు సమర్పించిన 34లక్షల 4వేల 664 రూపాయల విలువ గల ఆర్టికల్స్ విడుదల చేశామని, లక్షా 50వేల రూపాయల విలువ గల 30 డీజే బాక్స్‌లకు, 60వేల రూపాయల నగదుకు ఆధారాలు జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఇప్పటి వరకు సమర్పించనందున రిలీజ్ చేయలేదని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఇప్పటి వరకు 4 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 65 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1175 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా ఆ ప్రకటనలో తెలిపారు.

# నేడు మేడిగడ్డ పరిశీలనకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ?





**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్ట్ మేడిగడ్డ బ్యారేజీపై వస్తున్న కుంగిన వివాదంపై కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి శనివారం నాడు పరిశీలనకు వస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన అనంతరం ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మకమైనటువంటి ఎత్తిపోతల పథకం కింద ఏర్పాటు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి బ్యాక్ వాటర్ బ్యారేజీ అయిన మేడిగడ్డ బ్యారేజీ వద్ద కొన్ని పిల్లర్లు కుంగడంతో చర్చనీయాంశం అయిన అంశంపై కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్వయంగా శనివారం నాడు పర్యటించి, పరిశీలిస్తారు. మేడిగడ్డ ప్రాజెక్ట్‌లో నిర్మించిన మూడు నుంచి ఆరు పిల్లర్లు కుంగినట్లు వచ్చిన వార్తలపై కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ఈ మేరకు కేంద్ర జలవనరుల సమితి అధికారులు సైతం పర్యటించారు. పర్యటనలో భాగంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులను 22 ప్రశ్నలను అడుగగా, కేవలం 10, 12 ప్రశ్నలకే సమాధానం ఇచ్చినట్లు, మిగతా వాటిని దాటవేసినట్లు విశ్వసనీయ సమాచారం. జాతీయ స్థాయిలో అత్యంత పెట్టుబడి పెట్టి నిర్మించిన పంపింగ్ ప్రాజెక్ట్ వివాదంపై ఇప్పటికే గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పరిశీలించిన విషయం విధితమే. ఈ క్రమంలోనే భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి శనివారం నాడు స్వయం పరిశీలనకు రావడం గమనార్హం. కేంద్ర జలవనరుల శాఖ ఇచ్చిన నివేదిక ఆధారంగానే కిషన్ రెడ్డి సందర్శనకు వస్తున్నట్లు సమాచారం. అలాగే మేడిగడ్డపైన అన్నారం బ్యారేజీ వద్ద కూడా రెండు, మూడు పిల్లర్ల వద్ద నీటి బుడగలు వస్తున్నట్లు రెండు రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. ఈ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించేందుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వచ్చి అధికారులను అన్ని విషయాలు సమగ్రంగా సమాచారం సేకరించనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నిర్మించిన బ్యారేజీలలో వివాదం కావడం కేంద్ర ప్రభుత్వం స్పందించడం జాతీయ రాజకీయ పార్టీలుకూడా వాటినిక్షుణ్ణంగా పరిశీలించడంచర్చ నీయాంశం అయ్యింది. కాగా విషయంపై ఇప్పటి వరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలాంటి వివరణ ఇవ్వకపోవడం గమనార్హం.